RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం AKSHARA VEDAM TELUGU DAILY

## విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

తెలంగాణ స్టేట్ బ్యూరో పొన్నం ప్రసాద్ గౌడ్ 9666992524

సంచిక : 316 | సంపుటి : 02 | ఆదివారం 5-10-2025 | పేజీలు -8 | వెల: రూ. 05.00




# ఆత్మనిర్భర భారత్‌కు ఐటీఐలు కీలకం

- శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' సాకారం
- కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మోడీ
- బీహార్‌లో ప్రారంభించిన సీఎం నితీశ్ కుమార్

న్యూఢిల్లీ,

ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు (ఐటీఐ) ఆత్మనిర్భర్ భారత్‌కు కీలకమైన వర్క్‌షాప్‌లు అని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఐటీఐలు పారిశ్రామిక విద్యా సంస్థలు మాత్రమే కాదు, ఆత్మనిర్భర్ భారత్‌కు వర్క్‌షాప్‌లు అని ఆయన చెప్పారు. యువత సాధికారతకు మెగా ప్రోగ్రామ్‌గా ఈ ఈవెంట్‌ను ప్రధాని వర్ణించారు. 'శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' అని ఉటంకిస్తూ, స్కిల్డ్ వ్యక్తులను గౌరవించాలని ప్రధాని సూచించారు. ఈ సందర్భంగా రూ. 62,000 కోట్లకు పైగా విలువైన యువత- కేంద్రీకృత కార్యక్రమాలను ప్రధాని శనివారం ఢిల్లీలో ప్రారంభించారు.ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో

-మిగతా 2 లో



# ముంచుకొస్తున్న శక్తి తుఫాన్

- తీవ్ర తుఫానుగా శక్తి సైక్లోన్..
- గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు

న్యూఢిల్లీ,

అరేబియా సముద్రం లో శుక్రవారం ఏర్పడిన శక్తి సైక్లోన్ తీవ్ర తుఫాను గా మారిందని భారత వాతావరణ విభాగం వెల్లడించింది. అయితే ఈ తుఫాను భారత తీరానికి దూరంగా పశ్చిమ దిశగా కదులుతోందని ఐఎండీ తెలిపింది. దాంతో భారత పశ్చిమ తీరానికి ముప్పు తప్పినట్లేనని స్పష్టంచేసింది.గడిచిన ఆరు గంటలుగా ఈ శక్తి తుఫాను గంటకు 13 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ దిశగా కదులుతోందని ఐఎండీ అధికారులు తెలిపారు. ఇప్పుడు తీవ్ర తుఫానుగా మారడంతో గంటకు 90 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తున్నాయని వెల్లడించారు. ప్రస్తుతం సైక్లోన్ శక్తి ద్వారకకు పశ్చిమం వైపు 420 కిలోమీటర్ల దూరంలో, పాకిస్థాన్‌లోని కరాచీకి పశ్చిమ దిశగా 290 కిలోమీటర్ల ఉందని చెప్పారు.కాగా శక్తి తుఫాను ఈ ఏడాది అరేబియా

-మిగతా 2 లో



# నగరంలో మరోమారు వర్షం

- వచ్చేనాలుగు రోజులు రాష్ట్రంలో వర్షాలు
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

హైదరాబాద్,

హైదరాబాద్‌లో పలుప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వర్షం కురిసింది. తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. దక్షిణ ఇంటీరియర్ కర్నాటక నుంచి కొమోరిన్ ప్రాంతం వరకు తమిళనాడు అంతరభాగంగా సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని తెలిపింది. తమిళనాడు తీరం వెంబడి నైరుతి బంగాళాఖాతంలో సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని చెప్పింది. ఈ క్రమంలో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్,

-మిగతా 2 లో

# నక్సల్స్‌తో చర్చలు జరిపే ప్రసక్తే లేదు

## వారు ఆయుధాలు వదిలి లొంగిపోవాల్సిందే

- ప్రభుత్వ పునరావాస ప్యాకేజీ అందుకుంటే మంచిది
- అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకోం
- వచ్చే మార్చి నాటికి రెడ్ టెర్రర్‌కు ముగింపు పలుకుతాం
- జగదల్ పూర్ పర్యటనలో కేంద్రహోంమంత్రి అమిత్ షా



రాయ్‌పూర్,

నక్సల్స్‌తో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మరోసారి స్పష్టం చేశారు. వారంతా లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్ లోని జగదల్పూర్‌లో శనివారం నాడు జరిగిన ర్యాలీలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని, కేంద్రం ప్రకటించిన పునరావాస పాలసీని అందిపుచ్చుకోవాలని సూచించారు. బస్తర్ ప్రాంతంలో శాంతికి విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకైనా మావోయిస్టులు పాల్పడితే భద్రతా బలగాలు గట్టి జవాబిస్తాయని ఆయన హెచ్చరించారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 'రెడ్ టెర్రర్'కు ముగింపు పలికేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు. మావోయిస్టులతో ఇక ప్రభుత్వం ఎటువంటి చర్చలు జరపదని..ఆయుధాలు వదిలేసి

-మిగతా 2 లో

# రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు టెండర్ పక్రియ

- రైతులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగదు
- భూసేకరణలో నాటి బిఆర్ఎస్ నిర్లక్ష్యంలో ఆలస్యం
- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి



నల్లగొండ,

రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం టెండర్ పక్రియ ప్రారంభం కానుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. డిసెంబర్ లోపు టెండర్లు పూర్తి చేసి జనవరిలో పనులు ప్రారంభించేలా చేస్తామని చెప్పారు. శనివారం నాడు మంత్రి చిట్యాల లో మీడియాతో మాట్లాడుతూ.. 2017- 18 లో ప్రధాని మోదీ

-మిగతా 2 లో

# బీసీ రిజర్వేషన్లపై సుప్రీంలో సవాల్

- స్థానిక ఎన్నికల్లో 50శాతం మించి రిజర్వేషన్లు
- సుప్రీంలో పిటిషన్ వేసిన వంగా గోపాల్ రెడ్డి

న్యూఢిల్లీ,

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. స్థానిక ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ వంగ గోపాల్‌రెడ్డి సెప్టెంబరు 29న సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈనెల 6న పిటిషన్‌పై విచారణ

-మిగతా 2 లో



# ప్రయాణికులకు ఆర్టీసీ షాక్


- సిటీ బస్సుల్లో ఛార్జీల పెంపు
- సోమవారం నుంచి అమల్లోకి ఛార్జీలు

హైదరాబాద్,

టీజీఎస్ఆర్టీసీ ప్రయాణికులకు షాక్ ఇచ్చింది. సిటీ బస్సుల్లో ఛార్జీలు పెంచుతున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో నడిచే అన్ని బస్సుల్లో ఛార్జీలు పెంచుతున్నట్లు పేర్కొంది. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎస్ప్రెస్, ఈ-ఆర్డినరీ, ఈ-ఎక్స్ ప్రెస్, మెట్రో డీలక్స్, ఈ-మెట్రో, ఏసీ సర్వీసుల్లో ఛార్జీల పెంచుతున్నట్లు చెప్పింది. మొదటి మూడు స్టేజిలకు రూ.5, 4వ స్టేజి నుంచి రూ.10 అదనపు ఛార్జీల వసూలు చేయనున్నట్లు సమాచారం. మెట్రో డీలక్స్, ఈ-మెట్రో ఏసీ సర్వీసుల్లో మొదటి స్టేజీకి రూ.5, రెండో స్టేజీ నుంచి రూ.10 అదనపు ఛార్జీలు వసూలు చేయనుంది. అయితే.. పెరిగిన ఛార్జీలు సోమవారం నుంచి అమల్లోకి రానున్నాయి. తాజాగా ఛార్జీల పెంపుపై టీజీఎస్ఆర్టీసీ స్పందించింది.

-మిగతా 2 లో





# మరోమారు హైడ్రా దూకుడు

- కొండాపూర్‌లో 36 ఎకరాల్లో ఆక్రమణల కూల్చివేత
- హైకోర్టు తీర్పుతో తాత్కాలిక షెడ్లను కూల్చిన హైడ్రా
- దాదాపు 3600 కోట్ల విలువైన భూమిగా వెల్లడి

హైదరాబాద్,

భాగ్యనగరంలో హైడ్రా అధికారుల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. వరుసగా అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. శనివారం కొండాపూర్‌లో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. కొండాపూర్‌లోని బిక్షపతి నగర్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చివేసారు. ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నారు హైడ్రా సిబ్బంది. భారీ పోలీస్ బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతల వద్దకు మీడియాని

-మిగతా 2 లో

# స్థానిక ఎన్నికలపై బీజేపీ దృష్టి

## జూబ్లీహిల్స్ అభ్యర్థి కోసం త్రీమెన్ కమిటీ


హైదరాబాద్

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి మొదలైంది. ఎన్నికలకు ముహూర్తం దగ్గర పడుతుండటంతో అన్ని పార్టీలు తమతమ కార్యాచరణను రూపొందించుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికలపై బీజేపీ ఫోకస్ పెట్టింది. ఈనెల 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుండగా.. అభ్యర్థుల ఎంపికపై కసరత్తు మొదలుపెట్టింది. ఈనెల 5లోగా ప్రతీ స్థానానికి ముగ్గురు పేర్లను ఇవ్వాలని రాష్ట్ర బీజపీ అధ్యక్షుడు రాంచందర్

-మిగతా 2 లో

# భారత్‌కు విచ్చేస్తున్న బ్రిటన్ ప్రధాని..

- రెండు రోజుల అధికారిక పర్యటన ఖరారు..!



న్యూఢిల్లీ,

బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మెర్ భారత పర్యటనకు మొదటిసారి రాబోతున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆహ్వానాన్ని అంగీకరించిన స్టామెర్ రెండు రోజుల పర్యటన కోసం వచ్చే వారం ఇండియాకు విచ్చేయనున్నారు. ఈ విషయాన్ని శనివారం భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అక్టోబర్ 8, అక్టోబర్ 9వ తేదీల్లో స్టార్మెర్, మోడీ సమావేశం అవుతారని.. ఇరుదేశాల వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించనున్నారని సమాచారం.బ్రిటన్ ప్రధాని పర్యటన సందర్భంగా 'విజన్ 2035' వ్యూహాత్మక భాగస్వామ్యంపై ప్రధానంగా చర్చించే అవకాశముంది. ఈ పదేళ్ల ప్రణాళిక భారత్, బ్రిటన్ మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, ఆవిష్కరణలు,

-మిగతా 2 లో

# బీహార్‌లో ఎన్నికల సంఘం కమిషనర్ల పర్యటన

- పాట్నాలో అఖిలపక్ష నేతలతో చర్చలు
- ఒకేవిడత ఎన్నికలు నిర్వహించాలని కోరిన జెడియూ

పాట్నా,

బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఎన్నికల సన్నద్ధతపై రెండ్రోజుల పాటు అధికారులతో సమీక్షించేందుకు ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు వివేక్ జోషి, ఎస్ఎస్ సంధు శనివారం ఉదయం పాట్నా చేరుకున్నారు. తాజ్ హోటల్‌లో నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలో పాల్గొన్నారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈసీఐ సీనియర్ అధికారులు, బిహార్ చీఫ్ ఎలక్టోరల్ అధికారి వినోద్ గుంజ్యాల్ పాల్గొన్నారు. రాష్ట్రంలో గుర్తింపు పొందిన 12 రాజకీయల పార్టీలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఎన్నికల నిర్వహణపై వారి అభిప్రాయలను ఈసీఐ అడిగి తెలుసుకున్నారు.

-మిగతా 2 లో

# ఆత్మనిర్భర భారత్‌కు ఐటీఐలు కీలకం

(మొదటి తరువాయి)

జరిగిన కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మాట్లాడారు. యువతలో స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ నైపుణ్యాల్ని పెంచేందుకు ప్రధాన మంత్రి సేతు పథకాన్ని రూ. 60,000 కోట్లతో ప్రవేశపెట్టారు. దేశంలో 2014 వరకు 10,000 ఐటీఐలు ఉండగా, గత దశాబ్దంలో 5,000 కొత్తగా ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేశారని, ఈ 11 సంవత్సరాల్లో 1.5 కోట్ల మంది యువకులకు స్థానిక భాషల్లో స్కిల్స్ శిక్షణ ఇచ్చారని ప్రధాని తెలిపారు. అటు, బిహార్‌లోనూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ యువత సాధికారతను ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్నారు. నిశ్చయ్ స్వయం సహాయతా భత్తా యోజనాను ఆధునీకరించి, ప్రతి ఏటా 5 లక్షల మంది గ్రాడ్యుయేట్లకు రూ. 1,000 నెలవారీ స్కాలర్ షిప్, రెండు సంవత్సరాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో యువతకు ఫ్రీ స్కిల్ ట్రైనింగ్ అందిస్తున్నారు. అంతేకాదు, బిహార్ స్టూడెంట్ క్రెడిట్ కార్డ్ స్కీమ్‌ను రీడిజైన్ చేసి, యువతకు రూ. 4 లక్షల వరకు ఇంటరెస్ట్ ఫ్రీ లోన్‌లు ఇస్తున్నారు. ఇప్పటికే ఈ పథకం ద్వారా 3.92 లక్షల మంది విద్యార్థులు రూ. 7,880 కోట్ల లోన్‌లు పొందారు. గత రెండేళ్లలో బిహార్ ప్రభుత్వం 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యువత సామర్థ్యాన్ని మరింత పెంచడానికి ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పని చేస్తోందన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలన తో పోలిస్తే నితీశ్ ప్రభుత్వం బిహార్ విద్యా బ్జడెట్‌ను అనేక రెట్లు పెంచిందన్నారు. అందువల్లే నేడు బిహార్‌లోని మారుమూల గ్రామాల్లో కూడా పాఠశాలలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 19 జిల్లాలకు కేంద్రీయ విద్యాలయాలను ఆమోదించిందని తెలిపారు. ÷ూష్ట్ర ప్రభుత్వం 'స్టూడెంట్ క్రెడిట్ కార్డ్' ద్వారా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడానికి మద్దతిస్తోందన్నారు. దేశంలోనే బిహార్‌లో అత్యధిక యువ జనాభా ఉందని.. బిహార్ యువత సామర్థ్యం పెరిగినప్పుడు సహజంగానే దేశ బలం కూడా పెరుగుతుందని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నో ఏళ్లు యువత ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. దాంతో దేశంలో అభివృద్ధి కుంటుపడిందని మోదీ మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం భారత్ మూడో ఆర్థికశక్తిగా రూపుదిద్దు కునేందుకు సిద్ధమవుతోందన్నారు. బిహార్‌లో విద్యార్థుల కోసం పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. దిల్లీ విజ్ఞాన్ భవన్‌లో పీఎం–సేతు పథకాన్ని ప్రారంభించారు. ఇది విద్యార్థుల విద్యా, నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

## ముంచుకొస్తున్న శక్తి తుఫాన్

(మొదటి తరువాయి)

సముద్రంలో ఏర్పడిన తొలి తుఫానుగా నిలిచింది. రెండు రోజుల క్రితం అరేబియా సముద్రంలో ఈశాన్యం వైపు ద్వారకకు 240 కిలోమీటర్ల దూరంలో, పోరుబందర్‌కు 270 కిలోమీటర్ల దూరంలో అల్పపీడనం ఏర్పడింది. అది వాయుగుండంగా బలపడి గంటకు 12 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ–వాయవ్య దిశగా కదులుతూ తుఫానుగా మారింది. ఇవాళ తీవ్ర తుఫానుగా మారి పశ్చిమదిశగా కదులుతోంది.

## నగరంలో మరోమారు వర్షం

(మొదటి తరువాయి)

నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే సూచనలున్నాయని తెలిపింది. ఆదివారం ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురుస్తాయని అంచనా వేసింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, పెద్దపల్లి, ములుగు, భష్త్రపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. బుధశారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సిద్ధిపేట, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## బీసీ రిజర్వేషన్లపై సుప్రీంలో సవాల్

(మొదటి తరువాయి)

జరపనుంది. తెలంగాణలో స్థానిక ఎన్నికలకు ఇటీవల నగారా మోగింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషన్ తెలిపింది. దీంతో ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలోని బీసీ రిజర్వేషన్ల అంశం రోజుకో మలుపు తీసుకుంటుంది. ఇప్పుడు తాజాగా రిజర్వేషన్ల అంశం సుప్రీకోర్టుకు చేరింది. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు అయ్యింది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ సుప్రీంకోర్టులో వేశారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారంటూ.. పిటిషన్‌లో చెప్పుకొచ్చారు. గతంలో సుప్రీంకోర్టు 50 శాతం రిజర్వేషన్ మించరదంటూ ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా.. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఉన్నాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో గోపాల్ రెడ్డి వేసిన పిటిషన్ సోమవారం విచారణకు రానుంది. జస్టిస్ విక్రమ్ నాథ్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగనున్నట్లు సమాచారం. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు గత ప్రభుత్వం తీసుకొచ్చిన రిజర్వేషన్లను ఎత్తివేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలిపింది. దీనికి అన్ని పార్టీల నేతలు అంగీకారం తెలిపారు. ఆ తర్వాత వీటిని గవర్నర్ ఆమోదం కోసం రాజ్ భవన్‌కు పంపారు. అయితే ఈ బిల్లుకు గవర్నర్ ఇంకా ఆమోదం తెలుపలేదు. రిజర్వేషన్ల బిల్లుపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని.. తమ వద్దనే పెండింగ్‌లోనే ఉన్నాయని ఇటివల రాజ్ భవన్ వర్గాలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీసీ బిల్లుపై సుప్రీంకోర్టులో పిటిషన్ పడటం రాష్ట్ర ప్రభుత్వానికి షాక్ అని చెప్పవచ్చు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఏ తీర్పు ఇస్తోంది అనే దానిపై సర్వాత్ర ఉత్కంఠ నెలకొంది.

# నక్సల్స్‌తో చర్చలు జరిపే ప్రసక్తే లేదు

(మొదటి తరువాయి)

లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామన్నారు. ఆ విధంగా లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన వివిధ ప్రయోజనాలు అందిస్తామని..పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బస్తర్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన హోంమంత్రి 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుందని పునరుద్ఘాటించారు. మావోయిస్టులు తమతో చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారని.. ఇప్పుడు వారితో మాట్లాడడానికి ఏముందని ప్రశ్నించారు. బస్తర్ అంతటా ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఆయుధాలతో శాంతికి విఘాతం కలిగించే వారికి భద్రతా దళాలు తగిన సమాధానం ఇస్తాయని మావోయిస్టులను హెచ్చరించారు. గ్రామాల అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకోలేరని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ అభివృద్ధి కోసం రూ.4లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించిందని..భవిష్యత్తులో



మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. కొందరు వ్యక్తులు వాళ్లతో (నక్సల్స్) చర్చలు జరపాలంటూ మాట్లాడుతున్నారు. మళ్లీ చాలా స్పష్టంగా చెబుతున్నా. ఇటు ఛత్తీస్‌గఢ్‌లోనూ, అటు కేంద్రంలోనూ అధికారంలో ఉన్న మా రెండు ప్రభుత్వాలు బస్తర్‌తోపాటు నక్సల్ ప్రభావిత ప్రాంతం మొత్తాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాం' అని అమిత్‌షా అన్నారు. తాము ఎంతో ఆకర్షణీయమైన లొంగుబాటు పాలసీని తెచ్చామని, నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని కోరారు. అలా కాకుండా బస్తర్ ప్రాంతంలో శాంతికి భగం కలిగిస్తే సాయుధ బలగాలు, సీఆర్‌పీఎఫ్, రాష్ట్ర పోలీసులు తీవ్రంగా ప్రతిఘటిస్తాయని హెచ్చరించారు. బస్తర్ ప్రాంత అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అమిత్‌షా ప్రశంసించారు. గత పదేళ్లలో ఛత్తీస్‌గఢ్ అభివృద్ధికి రూ.4 లక్షల కోట్లకు పైగా కేంద్రం కేటాయించిందని, రాష్ట్రంలోని గిరిజనుల కోసం పలు పథకాలను బీజేపీ ప్రారంభించిందని చెప్పారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు 'స్వదేశీ'కి కట్టుబడితే ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా నిలుస్తుందని, దీనిని ఎవరూ అడ్డుకోలేరని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఇటీవల జీఎస్‌టీ రేట్లు తగ్గించడం ద్వారా ఎంతో ఉపశమనం కలిగించారని, స్వదేశీ సంస్కృతికి మనమంతా కట్టుబడితే దేశ ఆర్థిక వ్యవస్థ అత్యున్నత శిఖరాలకు చేరుకుంటుందని తెలిపారు.

# రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు టెండర్ పక్రియ

(మొదటి తరువాయి)

ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డుకు అంగీకరిస్తే..బిఆర్ఎస్ ప్రభుత్వం భూ సేకరణ చేయకుండా నిర్లక్ష్యం వహించిందని మంత్రి కోమటి రెడ్డి నాటి కేసీఆర్ ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. తాను ఎంపీగా ఉన్నపుడు రైతులకు అన్యాయం జరగకుండా ధర్నాలో పాల్గొని,ప్రజా ప్రభుత్వం వచ్చి మంత్రి అయిన తర్వాత మార్కెట్ రేట్ ఇప్పించి రైతులను ఒప్పించానని అన్నారు. తాను మంత్రిగా అయిన కొత్తలో 6శాతం భూసేకరణ మాత్రమే అయితే రైతులను ఒప్పించి ఇప్పుడు 98శాతం పైగా పూర్తి చేసామని చెప్పారు. 4లేన్ల ట్రిపుల్ ఆర్ 2035 నాటికి ట్రాఫిక్ రద్దీ పెరుగుతుందని, భవిష్యత్ అవసరాల దృష్ట్యా 6లేన్లుగా మార్చుకున్నామని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదనీ,రైతులు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. అలైన్మెంట్ విషయంలో పెద్ద వాళ్ళకు ఒక న్యాయం,పేద వాళ్లకు ఒక న్యాయం ఉండదని అందులో ఎలాంటి అనుమానం అవసరం లేదని తేల్చి చెప్పారు. నల్లగొండ బిడ్డగా..ఈ గడ్డకు అన్యాయం జరిగితే ఊరుకోనని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పునరుద్ఘాటించారు. సంగారెడ్డి నుండి నర్సాపూర్,తూప్రాన్, గజ్వేల్,జగదేవపూర్ వయా భువనగిరి,చౌటుప్పల్ వరకు 161.518కిలో మీటర్ల నార్త్ పార్ట్ ఉండనుందని అన్నారు. భూసేకరణ కోసం 6వేల కోట్లు ఖర్చు అవుతున్నాయని కేంద్రం,రాష్ట్రం చెరిసగం వాటా ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా 3వేల కోట్లు హడ్కో రుణం తెచ్చామని అన్నారు. ఇప్పటికే పలు మార్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిశామని,ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తాను కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమావేశం అయ్యామని పనులు వేగం చేసేలా మాట్లాడామని చెప్పారు. ఉత్తర భాగం అలైన్మెంట్ లో ఎలాంటి మార్పు ఉండదని,జనవరిలో పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. అందుకు కేంద్రం సహకరించాలని కోరారు. దక్షిణ భాగం విషయంలో రైతుల అనవసర ఆందోళన చెందొద్దని మంత్రి భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆర్ అండ్ బి మినిస్టర్ అయిన తాను రైతుల అంగీకారం తోనే ముందుకు పోతామని తేల్చిచెప్పారు. నేను రైతు బిడ్డను..రైతుకు అన్యాయం జరిగితే ఊరుకుంటానా అంటూ త్వరలోనే ముఖ్యమంత్రి తో మాట్లాడి మంత్రుల కమిటీ వేస్తామని తనను కలిసిన రైతులకు హామీ ఇచ్చారు. అయితే ఇటీవల పత్రికల్లో,సోషల్ మీడియాలో రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో అసత్య ప్రచారం చేస్తున్నారని రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ, నిర్మాణం కోసం 45వేల కోట్ల వరకు ఖర్చు అవుతుంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కట్టిన,ఇప్పుడు లక్షన్నర కోట్ల విలువ గల క్షఖీఖీ ను 7వేల కోట్లకు అమ్ముకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నదని,చరిత్రలో రోడ్లను అమ్ముకున్న పాపం బిఆర్ఎస్ ది మాత్రమేనని దుయ్యబట్టారు.

## మరోమారు హైడ్రా దూకుడు

(మొదటి తరువాయి)

పోలీసులు అనుమతించండం లేదు. రెండు కిలోమీటర్ల దూరంలోనే మీడియాను, స్థానికులను పోలీసులు అడ్డుకుంటున్నారు. కోర్టు ఆదేశాలతో హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో హైడ్రా భారీగా కూల్చివేతలు చేపట్టింది. ఆర్టీఏ కార్యాలయం పక్కన భిక్షపతి నగర్‌లో ఉన్న 36 ఎకరాల ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను హైడ్రా సిబ్బంది తొలగించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతల వద్దకు ఎవరినీ అనుమతించలేదు. రెండు కిలోమీటర్ల దూరంలోనే బారికేడ్లను ఏర్పాటు చేసి స్థానికులను అడ్డుకున్నారు. ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారు. ఈ విషయమై హైకోర్టు తీర్పు మేరకు హైడ్రా ఆక్రమణల తొలగింపును చేపట్టింది. తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించింది. చుట్టూ కంచె వేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది. సర్వే నంబర్ 59లోని ఈ భూముల విలువ రూ.3,600 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. మరోవైపు 60 ఏళ్లుగా తమ అధీనంలో భూములున్నాయని రైతులు చెబుతున్నారు. హైదరాబాద్ నగరంలోని కొండపూర్ లో ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించడం ద్వారా . దాదాపు 3600 కోట్ల రూపాయల విలవ చేసే 36 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని కొండాపూర్ ఆర్టీఏ కార్యాలయానికి సమీపంలోని సర్వే నంబర్ 59లో 36 ఎకరాల ప్రభుత్వ భూమిని కొంత మంది కబ్జా చేశారని హైడ్రా తెలిపింది. దీనిపై గతంలో రైతులకు అనుకూలంగా రంగారెడ్డి జిల్లా సివిల్ కోర్టు తీర్పు ఇచ్చింది. రంగారెడ్డి జిల్లా కోర్టు తీర్పును హైకోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాల్ చేసింది. దీంతో ఉన్నత న్యాయస్థానం సర్కార్ కి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆ 36 ఎకరాల భూమి ప్రభుత్వానిదే అని తేల్చి చెప్పింది. హైకోర్టు తీర్పు మేరకు శనివారం ఉదయం నుంచి కొండాపూర్ లోని బిక్షపతి నగర్ ప్రభుత్వ భూమిలో ఉన్న ఆక్రమణల తొలగింపును భారీ పోలీస్ బందోబస్తు మధ్య హైడ్రా సిబ్బంది చేపట్టింది. తాత్కాలిక షెడ్డులను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించింది. ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారని హైడ్రా అధికారులు తెలిపారు.

## బీహార్‌లో ఎన్నికల సంఘం కమిషనర్ల పర్యటన

(మొదటి తరువాయి)

రాష్ట్రంలో ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించాలని తాము కోరినట్టు జేడీ(యూ) ఎంపీ సంజయ్ ఝా తెలిపారు. బిహార్‌లో శాంతిభద్రతల సమస్య కానీ, నక్సల్స్ సమస్య కానీ లేవనీ, మహారాష్ట్రలో ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించిన తరహాలోనే బిహార్‌లోనూ ఎన్నికలు నిర్వహించాలని సమావేశంలో కోరామన్నారు. కాగా, ఎన్నికల పక్రియ సజావుగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణ సహకారం అందించాలని అఖిలపక్ష సమావేశంలో ఎన్నికల కమిషన్ కోరింది. మతసామరస్యం, పరస్పర గౌరవం చాటుకుంటూ ఎన్నికల పండుగలో పాల్గొనాలని, ప్రతి బూత్‌లోనూ పోలింగ్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించింది. ఓటర్ల జాబితా సవరణకు కమిషన్ తీసుకున్న చర్యలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు గరిష్ట ఓటర్ల సంఖ్య 1,200గా కమిషన్ నిర్ణయించడాన్ని స్వాగతించారు. ఛాత్ పండుగ పూర్తయిన తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని, ఇందువల్ల ఎక్కువ మంది తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని కమిషన్‌కు తెలిపారు. సాధ్యమైనంత తక్కువ విడతల్లో ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల తేదీలను ఈనెల 6 లేదా 7వ తేదీన ఎన్నికల కమిషన్ అధికారికంగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.

## ప్రయాణికులకు ఆర్టీసీ షాక్

(మొదటి తరువాయి)

ఆర్థిక భారాన్ని మోయలేకపోతున్నామని తేల్చి చెప్పింది. సిటీ బస్సుల్లో మెరుగైన వసతులు కల్పించాలంటే ఛార్జీలు పెంచక తప్పట్లేదు అని వివరించింది. పెరిగిన ఛార్జీలు సోమవారం నుంచి అమల్లోకి రానున్నట్లు ప్రకటించింది. సిటీ బస్సుల్లో పెరిగిన ఛార్జీలపై నగరవాసులు సహకరించాలని టీజీఎస్‌ఆర్టీసీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు తాజాగా ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటనలోని వివరాల ప్రకారం..

## స్థానిక ఎన్నికలపై బీజేపీ దృష్టి

(మొదటి తరువాయి)

రావు.. పార్టీ నాయకులను ఆదేశించారు. జట్పీటీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యత రాష్ట్ర కమిటీకే ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యత జిల్లా పార్టీ కోర్ కమిటీలకు అప్పగించనున్నారు. అలాగే జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కూడా సమయం దగ్గర పడుతుండటంతో.. అభ్యర్థి ఎంపికపై బీజేపీ కసరత్తు చేస్తోంది. దీని కోసం ముగ్గురు సభ్యులతో కమిటీని బీజేపీ ఏర్పాటు చేసింది. ఈ మేరకు జూబ్లీహిల్స్‌లో అభిప్రాయ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కమిటీకి ఆదేశాలు జారీ చేశారు. ఈ కమిటీలో మాజీ ఎమ్మెల్యే ధర్మరావు, మాజీ ఎంపీ రాములు, అడ్వకేట్ కోమల ఆంజనేయులుకు చోటు దక్కింది. ఈనెల 9వ తేదీన స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికపై అన్ని పార్టీలు ఫోకస్ పెట్టాయి. మరోవైపు జిల్లాల్లో పార్టీ అభ్యర్థుల నుంచి వివరాలు సేకరిస్తోంది. గ్రామస్థాయి నుంచి గెలుపు గుర్రాలపై దృష్టి సారించింది.

## భారత్‌కు విచ్చేస్తున్న బ్రిటన్ ప్రధాని..

(మొదటి తరువాయి)

రక్షణ, భద్రతపరమైన అంశాలకు సంబంధించినది. అంతేకాదు శక్తి, ఆరోగ్యం, విద్య, ప్రజల మధ్య సంబంధాల పురోగతి కోసం ఈ విజన్ 2035 ఉపయోగపడనుంది. పర్యటనలో రెండో రోజైన అక్టోబర్ 9న మోడీతో కలిసి స్టార్మెర్ ముంబైలో వ్యాపార, పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్నారు. ఇరుదేశాల మధ్య క్రాంప్రెహెన్సివ్ ఎకనామిక్ ట్రేడ్ అగ్రిమెంట్ లో ఉన్న అవకాశాలను వివరించనున్నారు. ప్రాంతీయ, అంతర్జాతీయ ప్రాధాన్యం అంశాలపై కూడా మోడీ, స్టార్మెర్ మధ్య చర్చ జరిగే అవకాశముంది. అనంతరం .. ఇరువురు 'గ్లోబల్ ఫిన్‌టెక్' ఆరో సీజన్ వేడుకలో పాల్గొంటారు. ఈ ఏడాది జూన్‌లో మోడీ బ్రిటన్ పర్యటనకు వెళ్లారు. అక్కడ స్టార్మెర్‌ను అధికారిక నివాసం 'చెకర్స్'లో కలిసిన మోడీ.. 2035 స్ట్రాటజీని ప్రస్తావించారు. ఈ సమయంలోనే భారత్, బ్రిటన్ ప్రతినిధులు మధ్య రక్షణ, పారిశ్రామిక రోడ్‌మ్యాప్‌పై సంతకాలు చేశాయి.

# యాదవులే కాబోయే పాలకులు

**-యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్.**

**-దసరా శుభాకాంక్షలు తెలిపిన ఈస్ట్ బోడుప్పల్ యాదవ సంఘం.**





**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/మేడిపల్లి: బోడుప్పల్,అక్టోబర్ 04,**
బోడుప్పల్ లోని రాములు యాదవ్ నివాసంలో ఈస్ట్ బోడుప్పల్ యాదవ సంఘం నాయకులు కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ యాదవ హక్కుల పోరాట సమితి: లక్ష్యాలు, పోరాటాలు యాదవ హక్కుల పోరాట సమితి అనేది యాదవ (గొల్ల, కురుమ) కమ్యూనిటీ యొక్క సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ హక్కుల కోసం కృషి చేస్తున్న ఒక జాతీయ స్థాయి సంస్థ. అని ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో ఈ సమితి క్రియాశీలకంగా ఉంది, అని యాదవుల అభ్యున్నతి కోసం ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ సమితి యొక్క ప్రధాన లక్ష్యాలు, డిమాండ్లు యాదవ కార్పొరేషన్ ఏర్పాటు: యాదవ కమ్యూనిటీ ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందడానికి ఒక ప్రత్యేక యాదవ కార్పొరేషన్ను ఏర్పాటు చేయాలని ఈ సమితి గట్టిగా డిమాండ్ చేస్తోంది. కార్పొరేషన్‌కు ప్రతి బడ్జెట్‌లో ? 5000 కోట్ల వరకు నిధులు కేటాయించాలని కోరారు. రాజకీయ ప్రాధాన్యత రాష్ట్రంలో యాదవ జనాభా దామాషా ప్రకారం, వివిధ రాజకీయ పార్టీలు చట్టసభల్లో (అసెంబ్లీ, మండలి) యాదవులకు తగినన్ని సీట్లు కేటాయించాలని, అదే విధంగా నామినేటెడ్ పదవులు, మంత్రి పదవులు ఇవ్వాలని తెలిపారు. ఈస్ట్ బోడుప్పల్ యాదవ సంఘం అధ్యక్షుడు కొండ ఐలయ్య మాట్లాడుతూ జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ నాయకత్వంలో ఈ సమితి క్రియాశీలకంగా పనిచేస్తూ, "యాదవులే కాబోయే పాలకులు" అనే నినాదంతో కమ్యూనిటీలో రాజకీయ చైతన్యాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తోంది. అని తెలిపారు. యాదవ కమ్యూనిటీకి సామాజిక న్యాయం, విద్య, ఉద్యోగాలలో మెరుగైన అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలనే లక్ష్యంతో ఈ సమితి పోరాటాన్ని కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు ఐలయ్య యాదవ్, మాజీ అధ్యక్షులు నర్సింగ్ యాదవ్,ఉపాధ్యక్షులు వీరేష్ యాదవ్,రిపోర్టర్ వెంకన్న యాదవ్,మురళీమోహన్ యాదవ్,రాజు యాదవ్, సత్తయ్య యాదవ్,అమూల్య మల్లికార్జున్ యాదవ్,కృష్ణ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విజయదశమి వేడుకలు

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన బజరంగ్ యూత్ అసోసియేషన్**



**అక్షర వేదం/హైదరాబాద్/ కవాడిగూడ:అక్టోబర్ 04,**
కవాడిగుడలో ఉన్నికోటలో జై బజరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో విజయ దశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజులు బట్టి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి శనివారం నాడు గంగమ్మ వాడికి చేర్చారు. ఈ కార్యక్రమంలో జగన్, సతీష్, రమేష్, శ్రీనివాస్, సాయి, మహేష్ వెంకటేష్, తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు.


## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు సంజీవ రెడ్డి



**అక్షరవేదం/గోదావరిఖని: అక్టోబర్ 04**
ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డా. జి. సంజీవ రెడ్డి తో కలసి , తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ శనివారం కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్ రెడ్డి ని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా దేశంలోని బొగ్గు గని కార్మికుల సంక్షేమం కొరకు కృషి చేస్తున్న జెబిసిసిఐ కి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చలు జరిగాయి. ఐఎన్టియుసి ప్రతినిధులను అన్ని కమిటీలలో చేర్చాలని ప్రతినిధులు కోరారు. దీని వల్ల బొగ్గు గనుల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించవచ్చని వారు పేర్కొన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించి, కోల్ ఇండియా ప్రతినిధులతో వెంటనే మాట్లాడి జెబిసిసిఐ లోని అన్ని కమిటీలలో ఐఎన్టియుసి కి ప్రాతినిధ్యం కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సింగరేణి కి కొత్త బొగ్గు బ్లాకులు మంజూరు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, సంస్థ క్రిటికల్ మినరల్స్ మైనింగ్ రంగంలో విస్తరించడానికి కేంద్రం నుంచి అవసరమైన సహకారం అందించాలని ప్రతినిధులు కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ సత్యజిత్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ఆర్.డి. చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## మల్దకల్ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన...

**- జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి...**




**అక్షర వేదం మల్దకల్ ప్రతినిధి అక్టోబర్ 04**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ ను ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. పాఠశాలలో అన్ని తరగతి గదులను ,సైన్స్ ప్రయోగ శాల , కంప్యూటర్ గది మరియు వంట గదులను తనిఖీ చేయడము జరిగిం ది.మధ్యాహ్న భోజనమును పరిశీలిం చడంజరిగింది.ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల హాజరును పరిశీలించి.ఈ విద్య సంవత్సరము పదవ తరగతి లో మంచి ఫలితాలు సాధించడానికి ఉపాధ్యా యులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టవల సిందిగా సూచించడమైనది. తరువాత. కే జి బి వి మల్దకల్ సందర్శించి ఉపాధ్యా యుల హాజరు ను పరిశీలించడం జరి గింది. కే జి బి వి లో స్టోర్ రూమ్ లోని అన్ని వస్తువుల నాణ్యతను మరియు స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించడం జరిగిం ది.వీరివెంటజిల్లాసెక్టోరల్అధికారిఅంపయ్య,మండలవిద్యాధికారిసురేష్,మరియు ఇతర ఉపాధ్యాయులు ఉన్నారు.

## పోగొట్టుకున్న ఐఫోన్ అప్పగించిన సీఐ మచ్చ శివకుమార్




**అక్షర వేదం న్యూస్ /హనుమకొండ అక్టోబర్ 4**
గుడిబండల్ కి చెందిన హరికిషన్ ఈ సంవత్సరం జూన్ నెలలో ములుగు క్రాస్ రోడ్ లో తన లక్ష రూపాయల విలువ గల ఐ ఫోన్ 16 ప్రో మొబైల్ ని పోగొట్టుకున్నాడు, సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగా ఈరోజు అట్టి మొబైల్ ని హనుమకొండ పోలీస్ స్టేషన్ ఐ టి కోర్ టీం రఘుపతి ట్రేస్ చేసి అతనికి అప్పగించడం జరిగినది ఈ సందర్భంగా సీఐ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ... ఎవరైనా తమ మొబైల్ ని పోగొట్టుకున్నట్లయితే సి ఈ ఐ అర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని సూచించారు.

## ఎస్ఓ2 జిఎంను కలిసిన పర్సనల్ అధికారులు



**అక్షరవేదం /గోదావరిఖని: అక్టోబర్ 04**
ఆర్జీ-1 ఎస్ వోటూ జీఎంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్ ని శనివారం తన కార్యాలయంలో పర్సనల్ డిపార్ట్ మెంట్ అధికారులు, వివిధ డిపార్ట్మెంట్ అధికారులు, ఉద్యోగులు కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. గతంలో జీడీకే-5 ఓసీపీ ప్రాజెక్టు అధికారిగా పనిచేసిన చంద్రశేఖర్ బదిలీపై కార్పొరేట్ కు వెళ్లాడని, ఇక్కడ పని చేసిన గోపాల్ సింగ్ బదిలీకావడంతో చంద్రశేఖర్ ని నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ యం. రవీందర్ రెడ్డి, డివై పియం వేణు, శ్రావణ్ కుమార్, ఫిరోజ్ ఖాన్, మరియు ఆఫీస్ సూపరిండెంట్ దేవాచారీ, అన్వేష్, దివ్య రెడ్డి, అనిత, సంతోష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎ.ఎల్.పి గని మేనేజర్ పదవి బాధ్యతలను స్వీకరించిన పెంచలయ్య




**అక్షర వేదం:అక్టోబర్ 04,రామగిరి.**
అడ్రియాల లాంగ్ వాల్ గని నూతన కాలరీ మేనేజర్ గా హస్తి పెంచలయ్య,సేఫ్టీ ఆఫీసర్‌గా కటకం కమలాకర్ శనివారం పదవి బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు నూతనంగా పదవి బాధ్యతలను చేపట్టిన ఇద్దరు అధికారులను పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ ప్రాజెక్ట్ అభివృద్ధికి వారి అనుభవం ఎంతో ఉపయోగపడుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తపరిచారు.కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కె. జనార్ధన్,ప్రాజెక్ట్ ఇంజినీర్ రఘురామ్,ఇతర అధికారులు,కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**అక్షరవేదం/గోదావరిఖని: అక్టోబర్ 04**
అంతర్గాం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గీట్ల శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుర్ర నూకరాజు లు శనివారం గోదావరిఖని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి రామగుండం ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడమే కాక, రానున్న పరిషత్, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దీ వెంకటేష్ గౌడ్, కాంపెల్లి సంతోష్ లతో పాటు కార్పోరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, నాయకులు దీటి బాలరాజు, మారెల్లి రాజిరెడ్డి తదితరులున్నారు.

# వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి.**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/మేడిపల్లి: అక్టోబర్ 04,**
దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 25వ డివిజన్ లోని శ్రీ సాయి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ మరియు మేడిపల్లి హనుమాన్ దేవాలయం యందు ప్రతిష్ఠించిన దుర్గాదేవి అమ్మవారు 11వ రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణలో అమ్మవారిని.దర్శించుకున్నా మాజీ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అనంతరం విజయదశమి దసరా పండుగ సందర్భంగా శమిపూజ కార్యక్రమంలో పాల్గొని అలైబలై కార్యక్రమం నిర్వహించారు.అన్న వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ పూజ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవీందర్ చారీ, కార్యదర్శి హరిందర్ యాదవ్,ఉత్సవ కమిటీ సభ్యులు ప్రభాకర్ చారి, లక్ష్మి, సరస్వతి, భానుప్రకాష్, నాగిరెడ్డి మరియు కమిటీ సభ్యులు,25వ డివిజన్ కాలనీ ల అధ్యక్షకార్యదర్శులు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్ లో ప్రతిభ చాటిన చెన్నూరు వాసి



**అక్షర వేదం, చెన్నూరు, అక్టోబర్ 4**
మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని విశ్వకర్మ కాలనీ చెందిన కొమ్మెర సతీష్ ఇటీవల భారత ప్రభుత్వం యూపీఎస్సీ ప్రకటించిన ఐఈ స్/ఇస్ స్ - 2025 లో ఎంపిక అయిన సందర్భంగా అతని స్వగృహంలో అర్చన రామ్ లాల్ గిల్డా దంపతులు కలిసి శుభాకాంక్షలు తెలియచేసి, శాలువాతో సత్కరించడం జరిగింది. వారి తండ్రి కొమ్మెర బ్రహ్మయ్య వృత్తి రీత్యా వాస్తు నిపుణులు సతీష్ తల్లి తల్లిదండ్రులను శాలువా తో సత్కరించారు.అనంతరం శుభాకాంక్షలు తెలియచేశారు, ప్రతిష్టాత్మకమైన ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్ లో ప్రతిభ కనబర్చి చెన్నూరు కు పేరు ప్రఖ్యాతలు తెచ్చినందుకు కొనియాడారు, భవిష్యత్ లో మరింత ఉన్నత పదవులు చేపట్టాలని ఆశించారు, ఈ కార్యక్రమంలో చెన్నూర్ మాజీ కౌన్సిలర్స్ జోడు శంకర్, రేవెల్లి మహేష్, జగన్నాధుల శ్రీను, వేముల మహేందర్, మేడ సురేష్ రెడ్డి, పెండ్యాల లక్ష్మణ్, మాన్సెట్టి శ్రీనివాస్, భూపాల లక్ష్మణ్, నయబ్, కొప్పుల రవీందర్, జాకీర్, అన్వర్, దేవేందర్ మరియు పుర ప్రముఖులు పులి కిషోర్, పెద్దింటి శ్రీనివాస్, నడిపెల్లి లక్ష్మణరావు, రేవెల్లి సత్యనారాయణ, చెన్నూర్ పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా సహాయక కేంద్రం ఏర్పాటు

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**అక్షర వేదం, మంచిర్యాల్, అక్టోబర్ 4**
మంచిర్యాల జిల్లాలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో సహాయక కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ - 2025 ఎన్నికల దృష్ట్యా నామినేషన్లు, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్, పోస్టల్ బ్యాలెట్ ఇతర ఎన్నికల సంబంధించి సమాచారం, ఫిర్యాదులు, ఇతర దరఖాస్తుల కొరకు హెల్ప్ లైన్ నం.08736- 250501 ఏర్పాటు చేయడం జరిగిందని, 24X7 సహాయక కేంద్రం సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రవర్తన నియమావళి అమలులో ఉందని, నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి సహాయక కేంద్రం నంబర్ లో సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సంబంధిత సమాచారం, ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు.

## ఘనంగా దుర్గామాత శోభాయాత్ర జైపూర్‌లో భక్తుల ఉత్సాహం ఉప్పొంగింది



**అక్షర వేదం, జైపూర్, అక్టోబర్ 4**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీలో దసరా నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర శనివారం ఘనంగా జరిగింది. భక్తి, ఆనంద, ఉత్సాహాలతో నిండిన ఈ శోభాయాత్ర పట్టణ ప్రజలను ఆకట్టుకుంది.గత పది రోజులుగా భక్తులు వివిధ రూపాల్లో దుర్గామాతను అలంకరించి ప్రత్యేక పూజలు, హెూమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆ ఉత్సవాల ముగింపుగా నిమజ్జన శోభాయాత్రను నిర్వహించారు.ఎస్టీ కాలనీ నుంచి ప్రారంభమైన ఊరేగింపు, మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా సాగి దుర్గామాత నామస్మరణలతో మారుమ్రోగింది. మహిళలు ముత్యాల హారతులు, కోలాటాలు ఆడి పండుగ వాతావరణాన్ని అలరించారు. యువకులు డీజే సౌండ్‌తో జై జై దుర్గామాత నినాదాలతో ఊరేగింపును ఉత్సాహభరితంగా మలిచారు.పట్టణంలోని ప్రతి వీధి పూలతో, దీపాలతో అలంకరించబడింది. భక్తులందరూ అమ్మవారి దర్శనానికి తరలివచ్చారు. శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు అమ్మవారి చరిత్ర, శక్తి వైభవాన్ని స్మరించారు.స్థానిక నాయకులు, ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తుల ఉత్సాహం, మహిళల భక్తి శ్రద్ధలు కలగలసి జైపూర్ పట్టణం మొత్తం దసరా శోభతో మెరిసిపోయింది.

# ఆడపిల్లల చదువుకు మార్గదర్శకంగా నిలిచిన పాలితం రమ్య యాదవ్

**- ఆడపిల్లల చదువును ప్రోత్సహిస్తే సమాజానికే వెలుగు - క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్**



**అక్షర వేదం:అక్టోబర్ 04,రామగిరి.**
రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన పాలితం రమ్య యాదవ్ సెంట్రల్ బోర్డ్ టాక్స్ అసిస్టెంట్ గా పనిచేస్తూనే స్టాఫ్ సెక్షన్ కమాండ్ గ్రాడ్యుయేట్ లెవెల్ పరీక్షలో ఆల్ఇండియా స్థాయిలో 882వ ర్యాంక్ సాధించి జీఎస్టీ ఇన్స్పెక్టర్‌గా ఎంపికైన ఘనత సాధించారు. ప్రస్తుతం దసరా పండుగ సందర్భంగా స్వగ్రామానికి వచ్చిన రమ్య యాదవ్ ను లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ తరపున ఘనంగా సన్మానించి చిరు జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ,క్లబ్ డైరెక్టర్ గంట వెంకట రమణ రెడ్డి,క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ పాలితం సత్యనారాయణ పద్మ యాదవ్ దంపతులు ఎంతో కష్టపడి తమ కూతురిని చదివించి పోటీ పరీక్షల్లో రాణించేలా ప్రోత్సహించినందుకు అభినందనలు తెలిపారు. తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టిన రమ్య యాదవ్ గ్రామానికే గర్వకారణమని, యువతకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.అలాగే ఆడపిల్లలు చదువులో ముందుకు వస్తే కుటుంబానికే కాక సమాజానికీ గౌరవం పెరుగుతుందని,రమ్య యాదవ్ విజయంతో గ్రామంలోని ప్రతి ఆడపిల్లలో పోటీ పరీక్షల పట్ల ఉత్సాహం పెరుగుతుందని పేర్కొన్నారు.అమ్మాయిల చదువును ప్రోత్సహించడం ద్వారా సమాజం ముందుకు వెళ్తుందని,ఒక ఆడపిల్ల చదివితే ఒక కుటుంబంతో పాటు సమాజానికి వెలుగునిస్తుంది అనే సందేశాన్ని అందరికీ రమ్య యాదవ్ విజయం గుర్తు చేస్తుందని అభిప్రాయపడ్డారు.లయన్స్ క్లబ్ సమాజంలో ఆడపిల్లల చదువును ప్రోత్సహించే కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తామని ప్రతినిధులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కల్వచర్ల మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య,రమ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్లు జాప్యం చేయడం అన్యాయం

**-పెన్షన్ కోసం ఏడాదిన్నరగా ఎదురుచూపులు**
**-7న కలెక్టరేట్ ముట్టడి విజయవంతం చేయండి..**
**-ఉమ్మడి జిల్లాధ్యక్షుడు కొహెడ చంద్రమౌళి**




**అక్షర వేదం ప్రతినిధి:పెద్దపల్లి, అక్టోబర్04:**
పదవివిరమణ చేసిననాడే ఉద్యోగ ప్రయోజనాలు ఉద్యోగి ఖాతాలో జమచేయాలని చట్టాలు చెబుతున్నా పాలకులు మాత్రం రిటైర్డు ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారని రిటైర్డు ఉద్యోగుల సంక్షేమసంఘం ఉమ్మడి జిల్లాఅధ్యక్షుడు కొహెడ చంద్రమౌళి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2004లో పదవివిరమణ చేసిన ఉద్యోగులకు ఏడాదిన్నరగా రిటయిర్మెంటు బెనిఫిట్లు మంజూరు చేయకుండా ప్రభుత్వం జాప్యం చేయడం అన్యాయమని అన్నారు. గ్రాట్యుటి, కమ్యూటేషన్, జిపిఎఫ్, జిఐఎస్, నగదు సెలవులు వంటి సదుపాయాలు పెండింగులో ఉన్నాయని వాపోయారు. గ్రాట్యుటీ కింద కేంద్ర ప్రభుత్వం రూ.20లక్షలు ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రూ.16లక్షలు చెల్లించి చేతులు దులుపుకోవడం పట్ల అభ్యంతరం తెలిపారు. పదవివిరమణ ప్రయోజనాలు అందుతాయోలేదోనన్న బెంగతో పలువురు రిటైర్డు ఉద్యోగులు మనోవ్యధకు గురై చనిపోయారని నిస్సహాయత వ్యక్తం చేశారు. 17నెలలపాటు నెలవారిగా డిఏ చెల్లిస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం 3నెలలు మాత్రమే చెల్లించి మోసం చేసిందన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే పెండింగ్ బకాయిలు చెల్లించాలని లేనిపక్షంలో ఉద్యమబాటను చేపట్టవలసి ఉంటుందని హెచ్చరించారు. దీనిలో భాగంగా ఈనెల 7న ఉమ్మడి జిల్లాల్లో కలెక్టరేటుల ముందు జరిగే నిరసన ప్రదర్శనలో రిటైర్డు ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని చంద్రమౌళి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి సుంకిచర్ల ప్రభాకరరావు, కోశాధికారి కనపర్తి దివాకర్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు నరెడ్ల వెంకట్ రెడ్డి, కోడం వెంకటరాములు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ పెద్దపల్లి కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలి

**- మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**



**అక్షర వేదం ప్రతినిధి,పెద్దపల్లి అక్టోబర్04:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛత హీ సేవ -2025-26 కార్యక్రమం భాగంగా పెద్దపల్లి పట్టణంలో పరిశుభ్రతా కార్యక్రమాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఆధ్వర్యంలో మినీ ట్యాంక్ బండ్ వద్ద ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఇంటి వద్ద సేకరించే తడి, పొడి చెత్తను వేరు చేయించి మున్సిపల్ సిబ్బందికి అందించడం ద్వారా "స్వచ్ఛ పెద్దపల్లి" లక్ష్య సాధనకు ప్రతి పౌరుడు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు మార్గదర్శకత్వంలో పట్టణంలోని చెరువులు, ట్యాంక్ బండ్ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, బతుకమ్మ అవశేషాలను తొలగించేందుకు ప్రత్యేక శుభ్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ లింగయ్య, రెవిన్యూ ఆఫీసర్ మనోహర్, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**- ఆటపాటలతో అంబరానంటిన బతుకమ్మ సంబరాలు...**




**అక్షర వేదం/జగిత్యాల అక్టోబర్ 4:**
జగిత్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో శనివారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు అత్యంత ఘనంగా జరుపుకున్నారు.తీరొక్క పువ్వులతో బతుకమ్మలను అందంగా పేర్చిన మహిళలు సాయంత్రం వేళలో గ్రామ కూడల్ల వద్ద పెట్టి వాటిచుట్టూ వలయాకరంగా చప్పట్లు కొడుతూ రామ రామ రామ ఉయ్యాలో... రామనే శ్రీరామ ఉయ్యాలో.... ఒక్కేసి పువ్వేసి చందమామ... ఒక్క జాములాయే చందమామ... అంటూ పాటలు పాడుతూ రాత్రి దాకా తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయం ఉట్టిపడేలా ఆడి పాడారు.ఉదయాన్నే లేచి మహిళలు తలంటూ స్నానాలు ఆచరించి సేకరించి తీసుకచ్చిన తంగేడు, గునుగు, బంతి, కట్ల, చామంతి, పట్టు కుచ్చులు తదితర పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పైన గౌరమ్మ ను ఉంచి దేవుడి ముందు పెట్టి మొక్కి కూడలి వద్ద ఉంచి మహిళలు అడిపాడీ సమీపంలోని చెరువులు,వాగులు కాలువల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసి పోయి రా బతుకమ్మ.. పోయిరావమ్మ... అంటూ సాగానంపి మహిళలు ఒకరికి ఒకరు సత్తు పిండి వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.ఈ సందర్భంగా జగిత్యాల రూరల్ మండలం లోని కల్లెడ గ్రామంలో సాంప్రదాయా పద్ధతిలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. కల్లెడ గ్రామంలో మహిళలు యువతులు, పిల్లలు సంప్రదాయ దుస్తులతో అందంగా అలంకరణలతో అట పాటల నృత్యాలు చేస్తూ అహుతులను అల్లరింపజేశారు.అలాగే తిప్పన్నపేట, రంగపేట, వెంకట్రావుపేర్, పెంబట్ల కోనాపూరు, తదితర గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను సంతోషాలతో జరుపుకున్నారు. బతుకమ్మ వేడుకల్లో భాగంగా కల్లెడ గ్రామంలో గ్రామ పంచాయితీ సెక్రటరీ రాజు వివిధ కూడలిలలో బతుకమ్మ ఘాటు వద్ద లైట్స్ ఆరెంజ్ చేసినారు. ప్రధాన కూడలి లో కచ్చిరు వద్ద కల్లెడ పి ఏ సి ఎస్ ఛైర్మెన్ సందీప్ రావు డిజే మెరక్యూర్ డిస్కో లైట్స్ ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో గ్రామ మాజీ సర్పంచ్లు మహేశ్వర్ రావు, అంకతి గంగాధర్, సత్యనారాయణ రావు, ఎంపిటిసిలు పరుశురాం గౌడ్, అంకతి రాజన్న, వార్డు సభ్యులు, గ్రామ కార్బార్ సురేందర్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, యువతులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# కల్వల గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక పూజల్లో చిలువేరు సమ్మయ్య గౌడ్




**- 55 మంది గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు టీషర్ట్స్ అందజేసిన సమ్మి గౌడ్**

**అక్షర వేదం /గ్రామం కల్వల , కేసముద్రం మండలం :-అక్టోబర్ 4.**

కేసముద్రం మండలం కల్వల గ్రామం లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాల నుండి భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న అమ్మవారి ఉత్సవాల కమిటీ ఆహ్వానం మేరకు కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు,సోదరీమణులు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు జిన్నా కిరణ్, ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్,కోశాధికారి మేకపోతుల మనీష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి గండి బబ్బి,కమిటీ సభ్యుల తో కలిసి జై భవాని మాత ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం కమిటీ సభ్యుల కోరిక మేరకు 55 టీ షర్టులను బహుగకరించి వచ్చే ఏడాది భవాని మాత ప్రతిమను ఇప్పిస్తానని వారికి మాటిచ్చారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ...ఆ జగన్మాత మాత ప్రత్యేక పూజలలో పాల్గొనే చక్కటి అవకాశం నాకు కల్పించినందుకు ఆ జగన్మాతకు అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ నా తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,ఆ తల్లి కల్వల గ్రామ ప్రజలను,యువతను ప్రతి ఒక్క కుటుంబాన్ని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి సంపదలతో సంపన్నులు అయ్యే విధంగా తల్లి ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ... మా ఆహ్వానం మేరకు పిలిచిన వెంటనే మా పై ప్రేమతో మా గ్రామం పై ఉన్న మక్కువతో పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు సమ్మయ్య గౌడ్ కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని వారి ఆశయాలు ఆ తల్లి నెరవేర్చాలా చూడాలని ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థాయికి చేరే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సామల రాజు,అడ్డూరి శ్రీకాంత్,అడ్డూరి నవీన్, కూన పవన్,దిలీప్ చారి, రాజశేఖర్, శ్రీకాంత్,శ్రీను,వేణు, శ్రీపాల్,నరేష్,అజయ్, సాత్విక్,వినయ్,ప్రవీణ్, మనోజ్,గగన్,మహేష్, కోటిరెడ్డి,రాజేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడే కార్యకర్తను గుర్తించండి

**అక్షర వేదం/డోర్నకల్ మండలం బొద్రాయి తండ:-అక్టోబర్ 4.**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలోని ఉమ్మడి బొద్రాయి తండా లో ఒక నిరుపేద రైతుబిడ్డ గా పుట్టి ప్రభుత్వ సాధారణ పాఠశాలలో చదువుతూ చిన్నతనంలోనే తండ్రి ని కోల్పోయినా అన్నదమ్ముల అండదండలతో చదువుకొని హైదరాబాద్ లో వుంటూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు విద్యార్థి దశలోనే అనేక ఉద్యమాల్లో పాల్గొని అత్యున్నత చదువు వరకు ఉస్మానియా యూనివర్సిటీ లోఎం.బి.ఎ లో డాక్టరేట్ను సంపాదించి అనేక కష్టాలను ఎదుర్కొని ప్రైవేట్ కళాశాలలో ప్రొఫెసర్గా పని చేస్తూ ప్రజా సేవే పరమావధిగా భావించి గ్రామ యూత్ అధ్యక్షులు గా పనిచేస్తున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో వున్నప్పుడు పార్టీ కోసం పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని ఎలాంటి పదవులు ఆశించని నాయకుడిగా వున్న సమయం లో డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్ రామచంద్ర నాయక్ పిలుపు మేరకు రాజకీయాల్లో అడుగుపెట్టి ప్రజా సేవ చేయడానికి కష్టాలను ఎదుర్కొని ప్రజల కోసం పనిచేసే నాయకుడిగా ఎదగాలి అనే సంకల్పంతో రాజకీయరంగ ప్రవేశం చేస్తూ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కి అత్యంత మెజారిటీ చూపించి సర్పంచ్ గా, పెరుమాళ్ల సంకీసా ఎంపీటీసీ గాను పోటీ చేసి అతి తక్కువ ఓట్ల తేడాతో ఓటమి చవిచూసిన నాయకుడుగా ఎదుగుతూ ఉన్నతమైన ఉద్యోగాన్ని కూడా వదులుకొని నియోజకవర్గంలో ప్రజా సేవ చేయడానికి పూనుకొని ఉద్యోగాన్ని కూడా పరిత్యజించి రాజకీయంలో పూర్తిగా ప్రవేశించి ప్రత్యక్ష రాజకీయాలకు అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని మహోన్నతమైన కార్యక్రమాలను పూనుకొని గ్రామంలో అనేక సమస్యలు వెలుగులోకి తెచ్చి పరిష్కారం కోసం కృషి చేసిన వ్యక్తి గా మరియు దేవాలయం నిర్మాణ పనులు పూర్తి చేయాలని అనేక కష్టాలు భరీస్తున్న కూడా పార్టీ కొరకు అనేక కష్టాలను లెక్క చేయకుండా పనిచేస్తున్నరూ గౌరవ డాక్టర్ రామచంద్రనాయక్ డోర్నకల్ ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆశీస్సులతో చందావత్ డాక్టర్ రమేష్

మహబూబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఇవ్వవలసిందిగా కాంగ్రెస్ పార్టీ తరఫున నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల దీపోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా చిలువేరు సమ్మయ్య గౌడ్

**తాళ్ల పూసపల్లి యంగ్ స్టార్ యూత్ అమ్మవారి విగ్రహదాత సమ్మి గౌడ్ చిలువేరు**

**అక్షర వేదం /గ్రామం తాళ్లపూసపల్లి - కేసముద్రం మండలం:- అక్టోబర్ 4.**



కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి గ్రామం లో యంగ్ స్టార్ యూత్ కమిటీ ఆహ్వానం మేరకు కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు,సోదరీమణులు, కమిటీ సభ్యుల తో కలిసి జై భవాని మాత ప్రత్యేక పూజల్లో భాగంగా పూజారి రాగి నితిన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దీపోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా పాల్గొన్నారు చిలువేరు సమ్మయ్య గౌడ్..అదేవిధంగా విగ్రహ దాతగా ముందుండి అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ... ఆ జగన్మాత ప్రత్యేక పూజలలో పాల్గొనే చక్కటి అవకాశం నాకు కల్పించినందుకు ఆ జగన్మాతకు అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ నా తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,ఆ తల్లి తాళ్లపూస పల్లి గ్రామ ప్రజలను,యువతను ప్రతి ఒక్క కుటుంబాన్ని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి పంటలతో సంపన్నులు అయ్యే విధంగా తల్లి ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నారు..అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ... మా ఆహ్వానం మేరకు పిలిచిన వెంటనే మా పై ప్రేమతో మా గ్రామం పై ఉన్న మక్కువతో మా యంగ్ స్టార్ యూత్ తో పాటు మా గ్రామం లో యువత కు అండగా ఉంటూ మాతో పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు సమ్మయ్య గౌడ్ కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని వారి ఆశయాలు ఆ తల్లి నెరవేర్చాలా చూడాలని ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థాయికి చేరే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు.. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సురేందర్,వల్లాల రాజేందర్, క్రాంతి, వంశీ, సతీష్, వేణు, మునేష్ ,శ్రవణ్, సుభాష్,మనోజ్,రాహుల్, ఉదయ్, భరత్, సాయి, సందీప్,యశ్వంత్, విశాల్,రాజు యశోద సునీత, అరుణ,గౌతమి, యమున,రమా, నాగమణి, భారతమ్మ, స్వప్న,ఉపేంద్ర,విజయ, శ్రీజ,రవళి, మీనాక్షి వరుణ్,గౌరమ్మ, అంజమ్మ, స్వరూప, పద్మ,నిహారిక,వర్షిని, మనస్విని,సౌజన్య సురాంబ, పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే

**గంధసిరి కృష్ణ కూతుర్ల నూతన వస్త్రలంకరణ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే**

**అక్షర వేదం/ మరిపెడ :-అక్టోబర్ 4.**




మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఆనేపురం గ్రామానికి చెందిన గంధసిరి కృష్ణ కూతుర్ల నూతన వస్త్రలంకరణ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ మాజీ జెడ్పిటిసి మాణిక్యం, తేజావత్ రవీందర్,మరిపెడ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సిందూర రవికుమార్ ,ప్రవీణ్ రెడ్డి ,దిగజార్ల ముఖేష్ ,రాంపల్లి అశ్వినిరవి ,అజ్మీర రెడ్డి ,గూగులోత్ లాల్ సింగ్ , నరసయ్య , గంట్ల మహిపాల్ రెడ్డి

# రోడ్డును కమ్ముకున్న చెట్లు

**- పట్టించుకునే వారెవరో తెలువక పరేషాన్ అవుతున్న వాహనదారులు**

**అక్షర వేదం/మంథని, అక్టోబర్ 04:**



మంథని మండల కేంద్రంలోని సూరాయపల్లి మీదుగా వెళ్లే రచ్చపల్లి దారి అధ్వానంగా ఉంది నిత్యవసరాల, అత్యవసర సమయంలో మంథనికి వచ్చి పోవాలంటే తక్కువ దూరం వలన రాకపోకలకు ప్రమాదకరంగా ఉన్నా రోడ్డు గుంతలు ఇరుపక్కల చెట్లతో దారి మూలమలుపులు పూర్తిగా కనబడక పోవడం వలన ప్రమాదాలు పొంచి ఉన్న దారి సరి చేయాలని గ్రామ ప్రజల ఆవేదన.

# మెట్ పల్లి ప్రెస్ క్లబ్ లో ఐజెయు జిల్లా కార్యవర్గ సభ్యులకు ఘన సన్మానం

**మెట్ పల్లి ప్రెస్ క్లబ్ కు నూతనం గాఎన్నికైన ఉపాధ్యక్ష కార్యవర్గ సభ్యులకు సన్మానం**



**అక్షర వేదం/కోరుట్ల అక్టోబర్ 4:**

గత రెండు నెలల క్రితం జగిత్యాల జిల్లకు ఐ జేయు ఎన్నికలు జరు గగా ఆ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎ న్నుకోబడ్డ జిల్లా కార్యవర్గ సభ్యు లు షేక్ సాజిద్ పాషా, బాసెట్టి హ రీష్ లను శనివారం రోజు మెట్ ప ల్లి ప్రెస్ క్లబ్ లో టీయూడబ్ల్యూజే ఐజేయు అధ్యక్ష కార్యదర్శులు బూ రం సంజీవ్, మమ్మద్ అజీమ్ ల ఆ ధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యుల ను ఘనంగా సన్మానించడం జరిగిం ది.వారితోపాటు మెట్టుపల్లి ప్రెస్ క్ల బ్ కు నూతనంగా ఎన్నికైన ఉపా ధ్యక్షులు , మహమ్మద్ అఫ్రోజ్, కా ర్యవర్గ సభ్యులు బొల్లం రాజు, ఓం కారీ శ్రీనివాసులను కూడా సన్మా నించారు. ఈ సన్మాన కార్యక్రమం లో ఉపాధ్యక్షులు జంగం విజయ్, గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్ , గౌరవ సలహాదారులు దాసం కిష న్,క్యాషియర్ మక్సూద్, జాయిం ట్ సెక్రెటరీ పుంఢ్ర శశికాంత్ రెడ్డి, పింజరి శివ,ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం డి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యు లు పోనగాని మహేందర్, కుర్ర రా జేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమే ష్ ,విజయసాగర్, సభ్యులు ఆగ సురేష్,ఆదిల్ పాషా, ఏసమేని గ ణేష్, ఎండి అభిద్, రాజశేఖర్, అ మ్ముల ప్రవీణ్, తేలుకంటే గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఘాట్ల పరిశీలన



**అక్షర వేదం/కోరుట్ల అక్టోబర్ 4:**

మెట్ పల్లి సద్దుల బతుకమ్మ నిమ జ్జనం ఉన్నందున వట్టి వాగు వద్ద ఉన్న బతుకమ్మ ఘాటును చెరువు వద్ద కెనాల్ దగ్గర రేగుంటలో వెంక ట్రావుపేటలో బతుకమ్మ ఘాట్లను మున్సిపల్ కమిషనర్ టి మోహన్ సిఐ అనిల్ సంయుక్తంగా కలిసి ప రిశీలించారు కమిషనర్ మాట్లాడు తూ బతుకమ్మ పండుగ పురస్క రించుకొని బతుకమ్మ ఘాట్ల వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరి గిందని బతుకమ్మ ఘాట్ల చుట్టూ భారీ కేడ్లు ఏర్పాటు చేయడం జరి గిందని లైటింగ్ పెట్టుచున్నామని సద్దుల బతుకమ్మ తీసుకొచ్చే ప్రజ లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని తెలిపారు.బతుకమ్మ ఘాట్ల చుట్టూ సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామని తెలిపినారు. బతుక మ్మ పండుగ ప్రశాంతమైన వాతావ రణంలో జరుపుకోవాలని కమిష నర్ ప్రజలందరికీ పండుగ శుభా కాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్ర మంలో ఎస్సై కిరణ్ కుమార్, డి ఈ నాగేశ్వరరావు, టిపిఓ రాజేంద్రప్ర సాద్ ,సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, ముజీబ్ పాల్గొన్నారు.

# మండలంలోసబ్ కలెక్టర్ పర్యటన



**అక్షర వేదం/మహాముత్తారం అక్టోబర్04 :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో శనివారం కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ పర్యటించారు. మహాముత్తారం, యామనపల్లి, రేగులగూడెం గ్రామాల ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవనాలకు స్థానిక మండల అధికారులతో సమీక్షించి ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు.

## ఘనంగా జువ్వాడి రత్నాకర్ రావు జయంతి వేడుకలు...

### వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్




**అక్షర వేదం/ధర్మారం:** మాజీ మంత్రి క్రీ. శే. శ్రీ జువ్వాడి రత్నాకర్ రావు జయంతి సందర్భంగా ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రత్నాకర్ రావు అంకితభావంతో పనిచేసే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి నిలిచారని ఆయన చూపిన ప్రజాసేవ మార్గం అందరికీ ఆదర్శనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వైభవంగా దుర్గాదేవి శోభయాత్ర



**అక్షర వేదం ప్రతినిధి: కమాన్ పూర్ అక్టోబర్ 04:** శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలందుకున్న దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కమాన్ పూర్ స్థానిక బస్టాండ్ సమీపంలో ఛత్రపతి యువసేన ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో ప్రత్యేక అలంకరణతో అమ్మవారు పూజలు అందుకున్నారు. శనివారం నిర్వహించిన అమ్మవారి శోభయాత్ర మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా సాగి మార్మోగింది. అధిక సంఖ్యలో మహిళలు ,పిల్లలు ఆట, పాటలతో, డీజే సౌండ్ లతో, కోలాటాల ఆటలతో ప్రత్యేక ఆకర్షణలతో పాల్గొన్నారు. భక్తి ఆనందోత్సవాలతో నిండిన ఈ శోభయాత్ర మండల కేంద్రంలోని ప్రజలను ఆకట్టుకుంది. అనంతరం ఉత్సవమూర్తి అయినా అమ్మవారిని గంగమ్మ ఒడికి తరలించారు. ఈ కార్యక్రమంలో భవాని దీక్ష పరులతో పాటు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మా పల్లె తల్లి పై చిన్న మెసేజ్



**అక్షర వేదం/మంథని,అక్టోబర్ 4:** పల్లె తల్లి పచ్చని పైరులతో పరుచుకున్న నుదురు గల గల పారే సెలయేరుల సిరులు మల్లెల పరిమళాలతో పులకించే గాలి అమ్మ ఒడి లాంటి పల్లె తల్లి నువ్వే.పల్లె గుండెలలో పచ్చదనం నింపి గొంతులో వాగమ్మ పాటలు వినిపించి పనిలో అలసిన రైతుకు సేద తీర్చి అమ్మ ఒడి లాంటి పల్లె తల్లి నువ్వే.చిరునవ్వుల మాధుర్యం పంచుకునే బంధం ఇంటింటికీ వెలుగునిచ్చే దీపం.అందరి ఆశలకు ఆశ్రయం అమ్మ ఒడి లాంటి పల్లె తల్లి నువ్వే నగరం రణగొణ ధ్వనులకు దూరంగా,ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా,కొత్త ఆశలకు నెలవై నిలిచి అమ్మ ఒడి లాంటి మా పల్లె తల్లి నువ్వే..మాదేశి శ్రావణ్ కుమార్ అక్షర వేదం పత్రిక మంథని టౌన్ ఇంచార్జ్

## జనహృదయనేతకు జననీరాజనం

### పుట్టినరోజు వేడుకల్లో ఉప్పొంగిన ప్రజాభిమానం భారీ కాన్వాయ్ తో స్వాగతం పలికిన బి.ఆర్.ఎస్ శ్రేణులు



**అక్షర వేదం/ వనపర్తి:** నీళ్ల నిరంజనుడి జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు.మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి 67వ జన్మదినం అత్యంత కోలాహలంగా,నాయకుల,కార్యకర్తల ,అభిమానుల,శ్రేయోభిలాషుల అభినందనలు శుభాకాంక్షలతో నిరంజన్ రెడ్డి స్వగృహం సందడిగా మారింది.భారీ కాన్వాయ్ తో ఇంటికి చేరుకున్న నిరంజన్ రెడ్డి యువత అధ్యక్షులు సూర్యవంశం.గిరి,చిట్యాల.రాము, సునీల్ వాల్మీకి ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ప్రారంభించి సర్వమత ప్రార్థనల నడుమ వేదపండితుల,మతపెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు.అభిమాని మోహన్ ఆపిల్ పండ్లతో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు అందుకున్నారు.పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్ ఆధ్వర్యములో ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.నాగవరం గ్రామములో నిరంజన్ రెడ్డి రక్తదాన శిబిరం ప్రారంభించారు. అభిమానులు శ్రేయోభిలాషులు నాయకులు బాణసంచా కాల్చి శాలువాలు, నిలువెత్తు పూలదండలు ఇచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమములో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,గంధం.పరంజ్యోతి, జోహెబ్ హుస్సేన్ ఘనపూర్ నాయకులు లక్ష్మారెడ్డి,రాళ్ళ.కృష్ణయ్య, వనపర్తి మండల నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు భాజపా నాయకులు సిద్ధం కావాలి

**-రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ , చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం**

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ ,మాజీ ఎమ్మెల్యే రత్నం లకు దసరా శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ళ భాజపా నాయకులు**





**చేవెళ్ళ ,అక్షర వేదం** జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు భాజపా నాయకులు సిద్ధం కావాలని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ , చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నంలు అన్నారు. శనివారం చేవెళ్ల కు చెందిన బీజేపీ నాయకులు దసరా పండగ సందర్భంగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ అలాగే చేవెళ్ల మాజీ శాసనసభ్యులు కే ఎస్ రత్నంలను మర్యాదపూర్వక కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో గౌండ్ల కృష్ణ గౌడ్, కరికే శ్రీనివాస్, మాల నరేష్, ఎర్రోళ్ల రామకృష్ణ మొదలైన నాయకులు దసరా శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నంలు మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కూడా ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ శ్రేణులు ప్రణాళికతో ముందుకెళ్లాలని పేర్కొన్నారు. చేవెళ్ళ పార్లమెంటు స్థాయిలో గ్రామీణ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని స్పష్టం చేశారు. ప్రతి అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు సూచించారు.

# శిల్పారామం లో ఆకట్టుకున్న అమృత చేబియం భరతనాట్య ప్రదర్శన

**– ఆహుతులను తన నృత్యంతో అలరించిన నృత్యకారిణి**





**శంషాబాద్ ,అక్షర వేదం** శిల్పారామంలో చిన్నారి ప్రదర్శించిన భరతనాట్య ప్రదర్శన ఆహుతలను అలరించిందని నిర్వాహకులు తెలిపారు. హైదరాబాదులోని మాదాపూర్ శిల్పారామంలో నవరాత్రి బతుకమ్మ దసరా ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం ఆహ్లాదకరమైన భరతనాట్య ప్రదర్శన ప్రేక్షకులను అలరించింది గురువులు రాగిణి అయ్యర్ రక్షిత రఘునాథన్ శిష్యుల ఈ సుందర నృత్యం సమర్పణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీమతి గీత ఆనంద్ స్థాపకురాలు ట్రస్ట్ ఆనంద వి పి ఆనంద్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్, సావి రియాల్టీ ఆర్థిక ఇన్ఫ్రా అధ్యక్షత వహించారు కళాకారుల ప్రతిభను గురువుల నిబద్ధతను ప్రసంశిస్తూ భారతీయ సంస్కృతిక వారసత్వాన్ని కాపాడడంలో యువత పాత్రను కొనియాడారు. వారిలో అమృత బిబిఎం హైదరాబాద్ ప్రసిద్ధ పాఠశాల ఐబీ విద్యార్థిని తన భావ ప్రదర్శన లయ నైపుణ్యం నృత్యభావాలతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకుందని తెలిపారు. ఐదేళ్ల వయసులోనే అమృత తన నృత్య ప్రయాణాన్ని పద్మశ్రీ డాక్టర్ దేవిక రెడ్డి శిష్యత్వంలో కూచిపూడి ప్రారంభించిందని తర్వాత ఆమెకు భర్త నాట్యం పై ఆసక్తి పెరిగి 2021 నుండి వజహూరు బాని శైల్లో గురువు శ్రీమతి రాగిణి అయ్యంగారి వద్ద శిక్షణ పొందుతుందని తెలిపారు. అమృత డాక్టర్ సరోజ వైద్యనాథన్ వద్ద అభినయానికి శిక్షణ పొందిందని తెలిపారు ఈ ఐదు నెలలుగా ఆమె గురువుల మార్గదర్శకత్వంలో కఠిన సాధన ఆన్లైన్ శిక్షణ కొత్త నృత్యదారులతో సాధన ఫలితాన్ని అందంగా ప్రదర్శించిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాకేష్ విలియం ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ నార్మల్ కార్ హెల్త్ సైన్సెస్ హాజరై తన కుమార్తె అమృత కళా ప్రయాణం పై అనుభవాన్ని వ్యక్తం చేశారు. అమృత ఆమె బృందం ప్రదర్శించిన నృత్యాలు పెద్దలతో పాటు ప్రేక్షకుల మెప్పు పొంది అన్నారు భారతీయ కళా సంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించాలని ఆమె ఉద్దేశం అని అన్నారు.కార్యక్రమంలో అమృత చెంబియా యొనమాంద్ర అనన్య అనూష్ వశిష్యం మంజునాథ్ శాతాక్షి త్యాగశంకర్ అనివర్ధి విజై భారత్ నక్షత్ర సురోషి తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన సుమిత్ర భాయ్ అంత్యక్రియలు

**-అంత్యక్రియలకు హాజరైన మాజీ ఎమ్మెల్సీలు అలుగుబెల్లి, చేరుపల్లి**

**-మాజీ ఎమ్మెల్యే లు జూలకంటి, నల్లమోతు, తిప్పన**





**మిర్యాలగూడ. అక్షర వేదం** సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ సతీమణి సుమిత్ర భాయ్ అంత్యక్రియలు శనివారం ముగిసాయి.ఆమె మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె మృత దేహంను మాజీ ఎమ్మెల్యే లు జూలకంటి రంగారెడ్డి, నల్లమోతు భాస్కరరావు, తిప్పన విజయసింహా రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ లు చేరుపల్లి సీతారాములు, అలుగుబెల్లి నర్సిరెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ, సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హిందూ స్మశాన వాటికలో సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. సంతాపం తెలిపిన వారిలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ, సయ్యద్ హాసం, కందాల ప్రమీల, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, నూకల జగదీష్ చంద్ర, పారేపల్లి శేఖర్ రావు, ఎండి సలీం, సత్తయ్య, రవి నాయక్, డా మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, వరలక్ష్మి, సీతారాములు, రెమీడల పరుశురాములు, వినోద్ నాయక్, శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్, అయూబ్, ఏం సిపిఐ యు రాష్ట్ర నాయకులు వస్కుల మట్టయ్య, టిడిపి నాయకులు బంటు వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు బంటు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, ఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ అనుముల మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వాడపల్లి రమేష్ తదితరులు ఉన్నారు.

# ఫ్యూచర్ సిటీతో మహేశ్వరం అన్ని రంగాలలో అభివృద్ధి.

**-ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించండి.**

**-నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్.**



**మహేశ్వరం, అక్షర వేదం** ఫ్యూచర్ సిటీ రావడంతో మహేశ్వరం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహేశ్వరం, కందుకూరు మండలాల నాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ.. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్, ఏకకాలంలో రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు తదితర సంక్షేమ పథకాలను ప్రజాపాలనలో అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతానికి ఫ్యూచర్ సిటీ రావటం వల్ల జరిగే అభివృద్ధిని ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. ఈ ప్రాంతం ఎక్కడలేని విధంగా భూముల ధరలు, ఉపాధి అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు పెద్ద ఎత్తున రానున్నాయని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఇక ముందు అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన అన్నారు. అభివృద్ధి సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని ఆయన తెలిపారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలలో ప్రతి కార్యకర్త ఒక సైనికుని వలె పనిచేసి పార్టీ అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణ నాయక్, వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, నియోజకవర్గం సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి మండల కో-ఆర్డినేటర్లు ఇన్చార్జులు, అబ్జర్వర్లు పాల్గొన్నారు.

# బిజినెస్

## 3వేల మంది ఉద్యోగులను తొలగించనున్న రెనాల్ట్..!

### అసలు కారణం ఇదే..!




ఫ్రెంచ్‌కు చెందిన ప్రముఖ కార్ల తయారీ కంపెనీ రెనాల్ట్ భారీగా ఉద్యోగులను తొలగించేందుకు రంగం సిద్ధం చేసింది. దాదాపు 3వేల వరకు ఉద్యోగులను తొలగించే అవకాశం ఉంది. హ్యూమన్ రీసోర్స్, ఫైనాన్స్, మార్కెటింగ్ వంటి సపోర్టింగ్ సర్వీసెస్‌లో సుమారు 15శాతం మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు తెలుస్తున్నది. లేఆఫ్స్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, నిర్దిష్ట సంఖ్య చెప్పలేమని కంపెనీ ఒక ప్రకటనలో పేర్కొంది. అయితే, కార్యకలాపాలను సరళీకృతం చేయడం, వేగవంతం చేయడం, ఖర్చులను నియంత్రించడానికి ఉన్న మార్గాలను పరిశీలిస్తున్నట్లు రెనాల్ట్ పేర్కొంది. పలు నివేదికల ప్రకారం.. రెనాల్ట్ ప్రధానంగా యూఎస్ మార్కెట్‌లో కార్లను విక్రయించకపోవడం ద్వారా ట్రంప్ సుంకాల బారి నుంచి బయటపడింది. కానీ, దాని ప్రభావం పరోక్షంగా కంపెనీపై పడనున్నది. యూరోపియన్ ప్రత్యర్థులపై యూఎస్ వాణిజ్య అడ్డంకుల ఒత్తిడి రెనాల్ట్ తన దేశీయ మార్కెట్‌లో విక్రయించే ప్రయత్నాలను తీవ్రతరం చేసింది. ఫ్రెంచ్ కంపెనీపై ఒత్తిడిని పెంచింది.రెనాల్ట్ చైనా కంపెనీల నుంచి గట్టి పోటీని ఎదుర్కొంటుంది. ముఖ్యంగా ఎలక్ట్రిక్, హైబ్రిడ్ వాహనాల నుంచి తీవ్రమైన పోటీ నెలకొంది. రెనాల్ట్ తన కార్లలో 70శాతం కంటే ఎక్కువ యూరప్‌లో విక్రయిస్తుంది. అయితే, విక్రయాల వేగం నెమ్మదించింది. అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలోకి విస్తరించడం చాలా అవసరమని కంపెనీ భావిస్తుంది. ఈ మేరకు 2027 నాటికి యూరోపియన్ యేతర మార్కెట్లలో ఎనిమిది కొత్త మోడళ్లను విడుదల చేయడానికి మూడు బిలియన్ యూరోలు (సుమారు 3.4 బిలియన్ డాలర్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు రెనాల్ట్ ఇప్పటికే ప్రకటించింది. ఈ ప్రణాళిక భారతదేశంతో సహా ప్రధాన అంతర్జాతీయ మార్కెట్లపై దృష్టి పెట్టనున్నది. స్థానిక డిజైన్, తయారీ సామర్థ్యాలను పెంచేందుకు ఒక కొత్త డిజైన్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయబోతున్నది. ఇది కేవలం ఉత్పత్తికే కాకుండా, డిజైన్‌కు మాత్రమే పరిమితం కాకుండా భారతదేశం కేంద్రంగా మారాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## చరిత్రలో ఎన్నడు లేని విధంగా బంగారం, వెండి ధరలు..!

భారతదేశంలో బంగారానికి ఎల్లప్పుడూ డిమాండ్ ఉంటుంది. పండుగలు, పెళ్లిళ్ల సీజన్‌లో గోల్డ్ డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. ఇన్వెస్ట్‌మెంట్‌కి, మార్కెట్ అనిశ్చితుల్లో పెట్టుబడులు కాపాడుకోవడానికి కూడా గోల్డ్ వైపే చూస్తారు. ఈ డిమాండ్‌ని తీర్చడానికి భారత్ ఎక్కువ శాతం విదేశాల నుంచి బంగారాన్ని దిగుమతి చేసుకుంటుంది. ఇందుకు ప్రతి సంవత్సరం చాలా ఖర్చు అవుతోంది. కొంత కాలంగా బంగారం ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. రోజురోజుకీ ధరల రికార్డులు బద్దలవుతూ పోతున్నాయి. దీంతో స్వదేశంలో ఎక్కువ బంగారాన్ని ఉత్పత్తి చేయడానికి ప్రభుత్వం మార్గాలను అన్వేషిస్తోంది. నిన్నటితో పోలిస్తే బంగారం ధర పెరిగింది. తాజాగా అక్టోబర్ 4న దేశంలో తులం బంగారం ధర రూ.1,18,520కి చేరుకుంది.

ఇదిలా ఉంటే ప్రస్తుతం బంగారం తో పాటు వెండి కూడా అదే స్థాయిలో పెరుగుతోంది. వెండి ధర చరిత్రలో ఎన్నడు లేని విధంగా కిలో వెండి ధర 1.50 లక్షల రూపాయలు దాటేసింది. శనివారం కిలో వెండి




ధర రూ.రూ.151,900 వద్ద ఉంది. ఇక హైదరాబాద్, కేరళ, చెన్నై ప్రాంతాల్లో అయితే మరింత ఎక్కువగా ఉంది. ఇక్కడ కిలో వెండి ధర రూ.1,61,900 ఉంది. ముఖ్యంగా సిల్వర్ ఎక్కువగా పారిశ్రామిక ఉత్పత్తుల తయారీలో వాడుకుంటున్న నేపథ్యంలో భారీగా డిమాండ్ పెరిగిందని నిపుణులు పేర్కొంటున్నారు. ఎలక్ట్రిక్ వాహనాల తయారీలోనూ, సెమీ కండక్టర్ల తయారీలోనూ వెండిని ఎక్కువగా వినియోగిస్తున్నారు. ఈ కారణంగా కూడా వెండి ధర భారీగా పెరిగింది అని చెప్పవచ్చు. దీనికి తోడు వెండి లో పెట్టుబడి పెట్టే వారి సంఖ్య కూడా భారీగా పెరిగింది. ఇది కూడా వెండి ధరను ప్రభావితం చేసిందని చెప్పవచ్చు.

**ప్రధాన నగరాల్లో బంగారం ధరలు:**

ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,18,670 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,08,790 ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,18,520 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,08,640 ఉంది.

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,18,520 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,08,640 ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,18,900 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,08,990 ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,18,520 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,08,640 ఉంది.

## అమెజాన్ ఫ్రెష్ 270 పట్టణాలకు విస్తరణ

బెంగళూరు

ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ తన ఫ్రెష్ సేవలను 270కి పైగా పట్టణాలకు విస్తరించినట్లు వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు, చిత్తూరు, విజయనగరం, తిరుపతి నగరాలు, తెలంగాణలో కొత్తగా వరంగల్, ఆదిలాబాద్ పట్టణాల్లో తమ సేవలు లభ్యం అవుతున్నాయని ఆ సంస్థ పేర్కొంది. కేవలం రెండు సంవత్సరాల్లో 4.5 రెట్లు ఎక్కువ ప్రదేశాలకు విస్తరించామని వెల్లడించింది. తాజా పండ్లు, కూరగాయలు, పప్పుదినుసులు, గృహావసర వస్తుసామాగ్రి, స్థానికంగా ప్రజలు మెచ్చిన వస్తువులతో సహా దైనందిన అవసరాలకు కావలసిన ఉత్పత్తులను లక్షలాది కస్టమర్లకు అందుబాటులోకి తీసుకురావటానికి అమెజాన్ కట్టుబడి ఉందనడానికి ఇది నిదర్శనమని తెలిపింది.




## ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌కు కెప్టెన్‌గా గిల్,

### టీ20లకు సూర్య సారథ్యం.. వన్డేల్లోకి రోహిత్, కోహ్లీ

ముంబై :

ఆస్ట్రేలియా తో జరిగే వన్డే, టీ20 సిరీస్‌లకు చెందిన భారతీయ జట్టును ప్రకటించారు. టీమిండియా వన్డే జట్టుకు శుభమన్ గిల్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టనున్నాడు. ఇక టీ20 సిరీస్ మ్యాచ్‌లకు సూర్యకుమార్ యాదవ్ సారథ్య బాధ్యతలను నిర్వర్తిస్తాడు. ఆస్ట్రేలియా, ఇండియా మధ్య మూడు వన్డేలు, అయిదు టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. అక్టోబర్-నవంబర్ నెలల్లో ఆ మ్యాచ్‌లు ఉంటాయి. సీనియర్స్ మెన్స్ సెలక్షన్ కమిటీ భారత బృందాన్ని ఎంపిక చేసింది. అయితే వన్డేల్లో సీనియర్ క్రికెటర్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి ఛాన్స్ దక్కింది. ఆ ఇద్దర్నీ ఆసీస్‌తో సిరీస్‌కు ఎంపిక చేశారు. ఇక వైస్ కెప్టెన్సీ బాధ్యతలను శ్రేయాస్ అయ్యర్‌కు అప్పగించారు. వన్డేలకు వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్ ఎంపికయ్యాడు. వన్డే టీమ్‌లో నితీశ్, సుందర్, కుల్దీప్, హర్షిత్ రాణా, సిరాజ్, అర్షదీప్, ప్రసిద్ధ కృష్ణ, ధ్రువ్ జురెల్ , జైస్వాల్ కూడా ఉన్నారు.ఆసీస్‌తో జరిగే టీ20



సిరీస్‌కు సూర్యకుమార్ యాదవ్ సారథ్య బాధ్యతలు చేపట్టనున్నాడు. ఆ జట్టులో అభిషేక్ శర్మ, గిల్, తిలక్ వర్మ, నితీశ్, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ, వరుణ్ చక్రవర్తి, బుమ్రా, అర్షదీప్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సంజూ సాంసన్, రింకూ సింగ్, సుందర్ ఉన్నారు. అయితే వన్డే జట్టుకు స్పీడ్ బౌలర్ బుమ్రాను ఎంపిక చేయలేదు.తొలుత వన్డేలు జరుగుతాయి. అక్టోబర్ 19వ తేదీన పెర్త్‌లో ఫస్ట్ వన్డే, అడిలైడ్‌లో 23న రెండో వన్డే, 25న సిడ్నీలో మూడో వన్డే ఆడనున్నారు. తొలి టీ20 అక్టోబర్ 29వ తేదీన కెనబెరాలో జరగనున్నది. మెల్‌బోర్న్‌లో రెండో టీ20 అక్టోబర్ 31వ తేదీన, మూడవ మ్యాచ్ నవంబర్ 2న హోబర్ట్‌లో, నాలుగో టీ20 గోల్డ్ కోస్టులో నవంబర్ 6న, 5వ టీ20 బ్రిస్బేన్‌లో నవంబర్ 8వ తేదీన ఆడుతారు.

## వరల్డ్ కప్‌లో 'బెస్ట్ బాల్'..

### బంగ్లా పేసర్‌కు యార్కర్ కింగ్ ప్రశంసలు..!

దిగ్గజ క్రికెటర్ల నుంచి అభినందనలు, ప్రశంసలు ఊరికే రావు. అందుకు జట్టును గెలిపించే ప్రదర్శన ఒక్కటే చాలదు. అసాధ్యమనిపించేలా.. అందరూ అవాక్కయ్యేలా బౌలింగ్ నైపుణ్యం ఉండాలి. బంగ్లాదేశ్ పేసర్ మరుఫా అక్తర్ ఇప్పుడు క్రికెట్ లెజెండ్స్ చేత 'శభాష్' అనిపించుకుంటోంది. మహిళల వన్డే ప్రపంచ కప్‌లోగురువారం పాకిస్థాన్‌పై ఆమె సంచలన బౌలింగే అందుకు కారణం. ఆరంభంలోనే పాక్‌ను దెబ్బకొట్టిన అక్తర్.. మహిళల వరల్డ్ కప్‌లోనే ది బెస్ట్ బాల్ వేసిందని మెచ్చుకున్నాడు శ్రీలంక వెటరన్ లసిత్ మలింగ ప్రపంచకప్ లీగ్ దశలో గురువారం శ్రీలంకలోని ప్రేమదాస మైదానంలో బంగ్లాదేశ్, పాకిస్థాన్ తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్‌కు దిగిన పాక్‌కు మరుఫా అక్తర్ ఆదిలోనే షాకిచ్చింది. ఇన్నింగ్స్




మొదటి ఓవర్లోనే ఓపెనర్ ఇమైమా సొహైల్, సిద్రా అమిన్‌లను బౌల్డ్ చేసింది. సొహైల్ వికెట్ అయితే మ్యాచ్‌కే హైలైట్. పాక్ ఓపెనర్ ముందొకొచ్చి డిఫెన్స్ ఆడాలనుకుంది. కానీ, మరుఫా సంధించిన ఇన్‌స్వింగర్ రెప్పపాటులోనే లెగ్ స్టంప్‌ను గిరాటేసింది. బంగ్లా పేసర్‌కు ఫిదా అయిన మలింగ ఆమె సొహైల్‌ను బౌల్డ్ చేసిన బంతిని మహిళల వరల్డ్ కప్‌లోనే ది బెస్ట్ బాల్ అని కితాబిచ్చాడు.'ప్రస్తుతం జరుగుతున్న ప్రపంచ కప్‌లో మరుఫ్ వేసిన బంతి ది బెస్ట్. అలాంటి ఇన్‌స్వింగర్ వేసేందుకు చాలా నైపుణ్యం, నియంత్రణ కావాలి' అని తన ఫేస్‌బుక్ పోస్ట్‌లో రాసుకొచ్చాడీ యార్కర్ కింగ్. భారత మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ సైతం మరుఫాను అభినందించింది. 'మరుఫా చలా స్వింగ్ రాబట్టింది. సరైన లెంగ్త్‌లో బౌలింగ్ చేసింది. ఆమెకు ఇది మొదటి వన్డే ప్రపంచకప్. నిరుడు టీ20 వరల్డ్ కప్‌లో మరుఫా బౌలింగ్ చూసి ఇంప్రెస్ అయ్యాను' అని కామెంటేటర్ మిథాలీ అంది.ఒకేఓవర్లో సూపర్ డెలివరీతో రెండు వికెట్లు తీసిన మరుఫా బౌలింగ్ వీడియో మీరూ చూసేయండి. ఈ మ్యాచ్‌లో పాక్‌ను129కే కట్టడి చేసిన బంగ్లా.. అనంతరం 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. రెండు కీలక వికెట్లు తీసి బంగ్లాను పోటీలోకి తెచ్చిన మరుఫా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికైంది. తదుపరి మ్యాచ్‌లో అక్టోబర్ 7న ఇంగ్లండ్‌తో బంగ్లాదేశ్ తలపడనుంది.

# స్పోర్ట్స్

## ఫస్ట్ టెస్టులో విండీస్ విలవిల..

### ఇన్నింగ్స్ 140 రన్స్ తేడాతో ఇండియా విక్టరీ




అహ్మదాబాద్

వెస్టిండీస్‌తో జరిగిన ఫస్ట్ టెస్టులో ఇండియా భారీ విజయాన్ని నమోదు చేసింది. అహ్మదాబాద్ టెస్టులో ఇన్నింగ్స్ 140 రన్స్ తేడాతో గిల్ సేన గెలుపొందింది. ఇవాళ రెండో ఇన్నింగ్స్‌లో విండీస్ కుప్పకూలింది. కేవలం 146 పరుగులకే ఆలౌటైంది. మూడో రోజు ఉదయం ఆట ప్రారంభానికి ముందే ఇండియా తన ఫస్ట్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేయడంతో.. వెస్టిండీస్ బ్యాటింగ్ ప్రారంభించింది.ఫస్ట్ సెషన్‌లోనే భోజన విరామ సమయానికి ముందు విండీస్ అయిదు వికెట్లను కోల్పోయింది. భారత స్పిన్నర్లు విండీస్ బ్యాటర్లకు దడపుట్టించింది. స్పిన్‌కు అనుకూలిస్తున్న అహ్మదాబాద్ పిచ్‌పై రెండో ఇన్నింగ్స్‌లో చెలరేగిపోయారు. విండీస్ బ్యాటర్లు చాలా ఈజీగా తమ వికెట్లను సమర్పించుకున్నారు.భారత బౌలర్లలో జడేజా 4, సిరాజ్ 3, కుల్దీప్ రెండు వికెట్లు తీసుకున్నారు. విండీస్ బ్యాటర్లలో అథనేజ్ 38, గ్రీవ్స్ 25 రన్స్ చేశారు.




# ఓటిటిలోకి మిరాయ్

తేజ సజ్జా, మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో కార్తిక్ ఘట్టమనేని తెరకెక్కించిన ఫాంటసీ అడ్వెంచర్ 'మిరాయ్' బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమా తాజాగా ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జియో హాట్‌స్టార్ వేదికగా అక్టోబర్ 10 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ సంస్థ ఓ పోస్టర్ పంచుకుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఇది అందుబాటులోకి రానున్నట్లు జియో హాట్‌స్టార్ తెలిపింది. కథేంటంటే: సామ్రాట్ అశోక్ కళింగ యుద్ధం గెలిచాక.. జరిగిన విధ్వంసాన్ని తలచుకుని పశ్చాత్తాప్పడతాడు. ఆ వినాశనానికి తనలోని దైవశక్తే ఓ కారణమని భావించి.. ఆ శక్తిని తొమ్మిది గ్రంథాల్లో నిక్షిప్తం చేసి.. వాటి రక్షణ బాధ్యతను తొమ్మిది మంది యోధుల చేతుల్లో పెడతాడు. కొన్ని శతాబ్దాల తర్వాత ఆ గ్రంథాలపై దుష్టశక్తి మహావీర్ లామా (మంచు మనోజ్) కన్ను పడుతుంది. అతను కోరుకున్నట్లుగా అమరత్వాన్ని సాధించి.. ప్రపంచాన్ని శాసించే శక్తిగా ఎదగాలంటే తొమ్మిదో గ్రంథం అవసరమవుతుంది. కానీ, అమరత్వానికి సంబంధించిన ఆ గ్రంథాన్ని సొంతం చేసుకోవడం అంత తేలిక కాదు. ఎందుకంటే దానికి రక్షణగా ఉండేది అంబిక (శ్రియ). మహావీర్ రూపంలో ప్రపంచానికి ఎదురుకానున్న ముప్పను ముందే జ్ఞాన దృష్టితో చూసిన అంబిక.. అతన్ని ఎదుర్కొనేందుకు తనకు పుట్టిన బిడ్డ వేద (తేజ సజ్జా)ను పసికందుగా ఉన్నప్పుడే దూరం చేసుకుంటుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అనాథగా వివిధ ప్రాంతాల్లో పెరిగిన వేద తన బాధ్యతను.. తల్లి ఆశయాన్ని ఎలా తెలుసుకుంటాడు? అన్నది తెరపై చూసి తెలుసుకోవాలి.



# బ్లాక్ డ్రెస్‌లో మృణాల్ అందాల సెగలు..

అందాల ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.ఈ అమ్మడు తన అంద చందాలతో ఎంతో మంది మదిని దోచుకుంది. తాజాగా ఈ బ్యూటీ బ్లాక్ డ్రెస్‌లో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.బుల్లితెరపై సీరియల్ ద్వారా మంచి ఫేమ్ సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ తన క్యూట్ నెస్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. సీరియల్ ద్వారా మంచి ఫేమ్ సంపాదించుకొని,సిల్వర్ స్క్రీన్ పైకి అడుగు పెట్టి తన నటనతో ప్రతి ఒక్కరి మనసు దోచుకుంది.సీతారామం మూవీతో టాలీవుడ్ అభిమానుల ఫేవరెట్ అయిపోయింది ఈ బ్యూటీ. ఈ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకొని వరసగా సినిమా ఆఫర్స్ అందుకుంది. తర్వాత ఫ్యామిలీ స్టార్, హాయ్ నాన్న పలు సినిమా చేసి తన కంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.హాయ్ నాన్న సినిమాతో మంచి హిట్ అందుకున్న ఈ బ్యూటీ, ఫ్యామిలీ స్టార్ మూవీతో ఫ్లాప్ అందుకుంది. ఇక ఈ మూవీతో ఈ అమ్మడుకు ఆశించిన స్థాయిలో అవకాశాలు రాలేదు. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గడంతో బాలీవుడ్ కోలీవుడ్ చక్కేసింది ఈ చిన్నది.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా బ్లాక్ డ్రెస్, తన అంద చందాలతో అందినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



# స్టార్ కిడ్స్ ఇంబ్బందులు చెబితే నమ్మరు: జాన్వీ

నెపోటిజం, సినీ నేపథ్యం పదాలు ఇండస్ట్రీలో ఎప్పుడూ వినిపిస్తూనే ఉంటాయి. బయటి వ్యక్తులు పరిశ్రమలో గుర్తింపు తెచ్చుకోవడానికి ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కోవాలని స్టార్స్ సైతం అంగీకరిస్తుంటారు. తాజాగా ఈ అంశంపై జాన్వీకపూర్ ఓ చర్చలో మాట్లాడారు. బయట వ్యక్తుల కష్టాలు వినడానికి అందరూ ఆసక్తి చూపుతారని కానీ, ఇండస్ట్రీకి చెందినవారు ఇబ్బందులు పడుతున్నామంటే ఎవరూ వినరని తెలిపారు. 'ఇన్‌సైడర్ అవుట్‌సైడర్' చర్చలో పాల్గొన్న జాన్వీకపూర్ నటీనటులను బయట వ్యక్తులు, సినీ పరిశ్రమకు చెందినవారు అని విభజించడం తనకు ఇష్టం లేదన్నారు. బయట నుంచి పరిశ్రమకు వచ్చినవారితో ఇండస్ట్రీ వారి కష్టాలను పోల్చడం అన్యాయమని అన్నారు. స్టార్ కిడ్స్ ఇబ్బందులు చెప్పినా విడ్డూరంగా ఉంటాయి. వాటిని వినడానికి కూడా ఎవరూ ఆసక్తి చూపరు. అయినా ఇండస్ట్రీలో ఉన్న స్టార్ కిడ్స్ ఎవరూ కష్టాలు పడ్డామని చెప్పరు. ఎందుకంటే బయటి వారితో పోల్చితే వారికి లభించిన సౌకర్యాలకు వారెప్పుడూ కృతజ్ఞతతోనే ఉంటారు. అలాకాకుండా 'మేం ఇంత కష్టపడుతున్నాం' అని చెబితే ఎవరూ వినరు. బయటి నుంచి వచ్చిన వ్యక్తులు ఇండస్ట్రీలో గుర్తింపుతెచ్చుకోవాలంటే ఎన్నో పోరాటాలు చేయాలని నేనూ అంగీకరిస్తాను. ఆ పోరాటాలు స్టార్ కిడ్స్‌కు అర్థం కావని జాన్వీ తెలిపారు. శ్రీదేవి కుమార్తెగా వెండితెరకు పరిచయమై.. మంచి పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు జాన్వీకపూర్.



# నీలిరంగు చీరలో రాశి ఖన్నా సొగసులు..

తెలుగులో వరుస సినిమాలతో తనకంటూ మంచి ఇమేజ్ క్రియేట్ చేసుకున్న హీరోయిన్ రాశి ఖన్నా. ప్రస్తుతం ఈ అమ్మడు హిందీలో బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరిస్తుంది. ఇటీవలే సిద్ధార్థ్ మల్హోత్రా సరసన యోధ చిత్రంలో నటించింది. కానీ మీకు తెలుసా.. రాశి ఖన్నా చిన్నప్పటి నుంచి నటి కావాలని అనుకోలేదు.రాశి ఖన్నా12వ తరగతిలో టాపర్‌గా నిలిచింది. రాశి %ఐఏఎస్% అధికారిణి కావాలని కలలు కన్నది. అందుకోసమే ఎక్కువగా చదువుతూ ఉండేది. కానీ అనుహ్యంగా సినిమాల్లోకి అడుగుపెట్టింది. మోడలింగ్ రంగంలోకి ఎంట్రీ ఇచ్చిన ఈ అమ్మడు..ఆ తర్వాత సినిమాల్లోకి వచ్చింది. నెమ్మదిగా అవకాశాలు అందుకుంది.జాన్ అబ్రహం చిత్రం "మద్రాస్ కేఫ్" తో రాశి ఖన్నా తన కెరీర్‌ను ప్రారంభించింది. ఈ చిత్రంలో ఆమె పాత్ర చాలా చిన్నది. ఆ తర్వాత తెలుగు, తమిళంలో వరుస అవకాశాలు అందుకుంది. ఇప్పుడు ఈ అమ్మడు పాన్ ఇండియా హీరోయిన్.. నెట్టింట విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది.మలయాళ పరిశ్రమలో, "విలన్" చిత్రంతో నటిగా మంచి మార్కులు కొట్టేసింది. కొన్ని రోజుల ఫర్జీ అనే వెబ్ సిరీస్ చేసింది. అయితే కొన్నాళ్లుగా తెలుగులో ఈ బ్యూటీకి అంతగా అవకాశాలు తగ్గిపోయాయి. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి.నీలిరంగు చీరలో గ్లామర్ ఫోజులతో మతిపోగొట్టేస్తుంది ఈ వయ్యారి. ఊహలు గుసగుసలాడే సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ.. ఆ తర్వాత గోపిచంద్ సరసన జిల్ సినిమాలో మెరిసింది. ఈ బ్యూటీ అందాలకు ఇప్పుడు కుర్రకారు ఫిదా అవుతున్నారు